ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 206
బుధవారం 05 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


ఇరాన్‌తో చర్చలు..
వారికి ఇదే చివరి అవకాశం: ట్రంప్

- ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- మంచి ఒప్పందంపై సంతకం చేసేందుకు ఇదే చివరి అవకాశమని హెచ్చరిక
- మొదటి దశలో హర్మూజ్ జలసంధి, తర్వాత అణు నిరాయుధీకరణపై చర్చిస్తామని వెల్లడి
- అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం చేసిన ఇరాన్
- ఒమన్‌తో మాత్రమే చర్చిస్తున్నట్లు తెలిపిన ఇరాన్ విదేశాంగ శాఖ



2

వాళ్లది విధ్వంసం, మాది పునర్నిర్మాణం..



రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు

- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్న సీఎం
- రెండేళ్లలో రూ.1.49 లక్షల కోట్ల సంక్షేమం, రూ.30,607 ఉద్యోగాలు అందించామని వెల్లడి
- అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతామని స్పష్టం చేసిన చంద్రబాబు
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా ట్రిపుల్ ఇంజన్ గ్రోత్ వ్యూహంతో సమగ్రాభివృద్ధి
- సంక్షేమం ఆగదు, అభివృద్ధీ ఆగదన్న చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనను "విధ్వంసం"గా అభివర్ణిస్తూ, తమ ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్నది "పునర్నిర్మాణం" అని స్పష్టం చేశారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, సంస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన దిద్దుబాటు చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను ఆయన సమగ్రంగా వివరించారు.

గత ఐదేళ్లది విధ్వంసం.. మాది పునర్నిర్మాణం

2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇది ఒక నిశ్శబ్ద విప్లవం అని చంద్రబాబు అభివర్ణించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయని, స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి కూడా లేదని

2

'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు
- తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం
- నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)
జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ▶2లో

రాష్ట్రం సుభిక్షంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదు: అనగాని

- అమరావతి నిర్మాణ పనులను పరిశీలించిన అనగాని, సవిత
- త్వరలోనే అన్ని భవనాలను హ్యాండోవర్ చేస్తామన్న అనగాని
- అమరావతి మహిళలు, రైతులను జగన్ హింసించారన్న సవిత



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)
వైసీపీ అధినేత జగన్ పై మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం జగన్‌కు అస్సలు ఇష్టం లేదని, అమరావతిపై నాడు తీవ్ర స్థాయిలో విషం చిమ్మారని మండిపడ్డారు. అమరావతిలోని నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అమరావతి వేదికగా మంత్రులు మీడియాతో మాట్లాడారు.ముందు అమరావతికి ఒకే చెప్పి, ఆ తర్వాత మూడు రాజధానులంటూ మాట మార్చారని అనగాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసం తర్వాత అమరావతి కట్టడాల పటిష్ఠతపై నివేదిక తెప్పించి రెండేళ్లలోనే పనులు పూర్తి చేశామని, త్వరలోనే అన్ని భవనాలను హ్యాండ్ ఓవర్ చేస్తామని స్పష్టం చేశారు. అలాగే భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి కూడా నాడు జగన్ అడ్డుపుల్ల వేశారని దుయ్యబట్టారు.మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలంటున్న వైసీపీ నేతలకు 'సైకిక్ ప్రాబ్లమ్ (మానసిక సమస్య)' ఉందంటూ ఎద్దేవా చేశారు. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మెగా పీటీఎం వంటి పథకాలు చేపట్టినందుకు లోకేశ్ రాజీనామా చేయాలా? ▶2లో

ప్రజా పోరాటాలతోనే ఈ20 నుంచి విముక్తి - కేజ్రీవాల్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 04)
ఈ20 ఇంధన విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనను దేశవ్యాప్తంగా మరింత ఉద్ధృతం చేస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. దీని నుంచి దేశ ప్రజలకు విముక్తి కలగాలంటే వందల మంది సరిపోరని.. పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ20 ఇంధన విధానానికి వ్యతిరేకంగా సేకరించిన దాదాపు 2.30 లక్షల వినతి పత్రాలతో మంగళవారం ప్రధానమంత్రి నివాసం వైపు మార్చ్‌గా వెళ్తున్న కేజ్రీవాల్, ఆప్ నాయకులను దిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు ఫిరోజ్ షా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తాము సేకరించిన వినతి పత్రాలను ప్రధానికి అందిస్తామని.. తమ వినతిని పీఎంఓకు చేరవేయాలని డిమాండ్ చేశారు.కేజ్రీవాల్ మాట్లాడుతూ.. "గోవా, గుజరాత్ రాష్ట్రాల్లో ఆప్ ఎమ్మెల్యేలు ఉన్నారు. అక్కడ కూడా ఈ 20 విధానాన్ని వ్యతిరేకిస్తాం. పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ప్రస్తావించగా ఈ 20 అమలుకే మొగ్గుచూపుతున్నట్లు కేంద్రం నుంచి సమాధానం వచ్చింది. ఈ విధానం వల్ల భారత రైతులకు కాకుండా అమెరికా రైతులకు లాభం చేకూరుతుంది. అమెరికా నుంచి ఇథనాల్ దిగుమతులు నిలిపివేసి భారత రైతుల ప్రయోజనాలను కాపాడాలి" అని ప్రధాని కోరారు.

మంత్రి నారాయణను సన్మానించిన క్రెడాయ్ ఏపీ ప్రతినిధులు.. జీవో 161పై హర్షం!

భవన నిర్మాణ అనుమతులను సులభతరం చేస్తూ జీవో 161 విడుదల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)
ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణను క్రెడాయ్ ఏపీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. భవన నిర్మాణ అనుమతుల నిబంధనలను సులభతరం చేస్తూ ఇటీవల ప్రభుత్వం జీవో నంబర్ 161 విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి పూలమాలలతో అభినందనలు ▶2లో



జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన రేపల్లె నియోజకవర్గం టీడీపీ నేత

రేపల్లె నియోజకవర్గంలో ఆసక్తికర పరిణామం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)
బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రేపల్లెకు చెందిన టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు వైసీపీలో చేరారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో జగన్ సమక్షంలో ఆయన పార్టీ కండువా ▶2లో

ఉనికిని కాపాడుకోవడానికి జగన్ రాజకీయ యాత్ర: మంత్రి దుర్గేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)
తన ఉనికిని కాపాడుకోవడానికి జగన్ పొగాకు రైతుల కోసం అంటూ రాజకీయ యాత్ర చేపడుతున్నారని మంత్రి కందుల దుర్గేశ్ విమర్శించారు. నిడదవోలు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో తక్కువ ధరకు బియ్యం పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద ప్రజలకు కూడా తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పి అవి అడిగితే బూతులు తిట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇది రైతు ప్రభుత్వమని... ధాన్యం కొనుగోలు చేసిన గంటల్లోనే నగదు జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎప్పుడైనా గిట్టుబాటు ధర ఇచ్చారా అంటూ ఆయన ప్రశ్నించారు. మంత్రి దుర్గేశ్ స్వయంగా తూకం వేసి బియ్యాన్ని ప్రజలకు అందించారు. కార్యక్రమంలో డీఎస్ఓ పార్వతి, మున్సిపల్ మాజీ చైర్మన్ భూపతి ఆదినారాయణ, తహసీల్దార్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు విద్యావ్యవస్థలో భాగం కావాలి : ఎమ్మెల్యే నల్లమిల్లి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)
విద్యతో పాటు క్రీడలు కూడా విద్యావ్యవస్థలో భాగం కావాలని, దీనివల్ల చిన్నతనం నుంచే విద్యార్థులకు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనపర్తి శ్రీ రామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం 'అమరావతి ఛాంపియన్‌షిప్-2026' అండర్-17 , అండర్-13 క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.? ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ▶2లో



తులసి రావును అభినందించిన మంత్రి స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

ఒంగోలు కలెక్టరేట్‌లో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల పదోన్నతి పై ఒంగోలు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన తులసిరావు మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నూతనంగా పదోన్నతి పొందిన శ్రీ తులసి రావు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి నూతన ఫారెస్ట్ రేంజ్ అధికారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒంగోలు రేంజ్ పరిధిలో అటవీ సంపద రక్షణ, పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక అటవీ పెంపకం కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ హిత కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, ప్రజాసేవలో నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తన పదోన్నతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సత్కరించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి రేంజ్ ఆఫీసర్ తులసీరావు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

మిషన్ ఎయిడ్స్ సురక్ష కింద 95-95-99 సూచికల పై సమీక్ష



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 4)

మార్కాపురం జిల్లా క్షయ, ఎయిడ్స్ వ్యాధుల నివారణాధికారి డాక్టర్ కె రాహుల్ అధ్యక్షతన మార్కాపురం జిల్లాలోని సిబ్బందితో నెలవారీ సమీక్ష సమావేశం, మిషన్ ఎయిడ్స్ సురక్ష కింద 95-95-99 సూచికల పై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో డాక్టర్ కె రాహుల్ పాల్గొన్న సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవీ నియంత్రణ లక్ష్యాలను సాధించడంలో మిషన్ ఎయిడ్స్ సురక్ష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం జిల్లాలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి జిల్లాలోని 6 ఐసీటీసీ వారీగా లక్ష్యాలు , సాధించిన పురోగతి, హెచ్ఐవీ పాజిటివ్ కేసుల గుర్తింపు, ఏఆర్‌టీ సేవలకు సకాలంలో అనుసంధానం అనే విషయాలను సమీక్షించారు. మార్కాపురం ఏఆర్‌టీ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సాయి కిరణ్ సిబ్బందికి సున్నితమైన, అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని హెచ్ఐవీ పాజిటివ్ కేసులను గుర్తించేందుకు ఎక్కువ సంఖ్యల పరీక్షా శిబిరాలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పనితీరును మెరుగుపరచేందుకు రోజు వారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, 95-95-99 లక్ష్యాలను సాధించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని డాక్టర్ సాయి కిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అమిన్ మాట్లాడుతూ అనే లక్ష్యంతో పని చేయాలని కోరారు. సాయి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులు వాడుతూ మధ్యలో ఆపేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి వారిని మందులు వాడేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ సమీక్షా కార్యక్రమంలో గ్రాండ్, హోప్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, జిల్లా ఎయిడ్స్ వ్యాధి నివారణా సిబ్బంది పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన రేపల్లె నియోజకవర్గం టీడీపీ నేత

కప్పుకున్నారు. గూడపాటికి వైసీపీ కండువా కప్పి జగన్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... గూడపాటి శ్రీనివాసరావును వైసీపీ కుటుంబంలోకి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా శ్రమించాలని పిలుపునిచ్చారు.గూడపాటి శ్రీనివాసరావు చేరికతో రేపల్లె నియోజకవర్గంలో వైసీపీ మరింత బలపడిందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. రానున్న రోజుల్లో క్షేత్రస్థాయి బలాబలాల దృష్ట్యా రేపల్లె నియోజకవర్గ రాజకీయం మరింత ఆసక్తికరంగా మారనుంది.

క్రీడలు విద్యావ్యవస్థలో భాగం కావాలి : ఎమ్మెల్యే నల్లమిల్లి

స్పష్టం చేశారు. చదువుతోపాటు క్రీడలను ప్రధానాంశంగా చేర్చి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 'అమరావతి ఛాంపియన్‌షిప్-2026' పోటీల్లో ప్రతిభ చాటిన విజేతలకు ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

వాళ్లది విధ్వంసం, మాది పునర్నిర్మాణం..

అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైందని, అమరావతిని ఆపేసి, పోలవరాన్ని నిర్వీర్యం చేసి, పారిశ్రామికవేత్తలను తరిమికొట్టి "బ్రాండ్ ఆంధ్రప్రదేశ్"ను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు అనునిత్యం శ్రమిస్తున్నామని తెలిపారు.

విభజన నష్టం కంటే విధ్వంసమే ఎక్కువ

2014లో రాష్ట్ర విభజన బాధాకరమైనప్పటికీ, 2019-24 మధ్య జరిగిన విధ్వంసం అంతకంటే భయంకరమైన మానసిక వేదనను మిగిల్చిందని చంద్రబాబు అన్నారు. విభజన సమయంలో 58% జనాభాకు 46% వనరులే వచ్చాయని, అయినా ఐదేళ్లలో కష్టపడి ఆర్థిక వ్యవస్థను ఒక దారికి తెచ్చామని గుర్తుచేశారు. కానీ, గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నాశనం చేసిందని, అధికారుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అగమ్యగోచర స్థితిలోకి నెట్టిందని విమర్శించారు.

ఆర్థిక గమనం.. రాష్ట్రాల మధ్య వ్యత్యాసం

గత ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోయిందని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "2014-15లో తెలంగాణ, ఏపీ మధ్య తలసరి ఆదాయ వ్యత్యాసం రూ.30,201గా ఉండేది. మా ఐదేళ్ల పాలనలో దాన్ని రూ.25,000కు తగ్గించగలిగాం. కానీ, 2019-24 మధ్య కాలంలో ఈ వ్యత్యాసం ఏకంగా రూ.1,06,854కు పెరిగిపోయింది. ఒకవేళ 2014-19 మధ్య సాధించిన 13.5% వృద్ధిరేటు కొనసాగి ఉంటే, రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చేది. అప్పుడు అప్పులు చేయాల్సిన అవసరం ఉండేది కాదు" అని ఆయన విశ్లేషించారు.

అప్పుల ఊబిలోంచి బయటపడేస్తున్నాం

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.9.74 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఏపీ 'జీరో డెట్ సస్టైనబిలిటీ' స్థితికి చేరిందని, అంటే అప్పు పుట్టని దుస్థితికి వచ్చిందని చంద్రబాబు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న రూ.48,616 కోట్ల బిల్లుల్లో ఇప్పటికే రూ.29,000 కోట్లకు పైగా చెల్లించామని, ఉద్యోగుల బకాయిలు రూ.30,849 కోట్లు క్లియర్ చేశామని వివరించారు. అధిక వడ్డీలకు తీసుకున్న రూ.50,000 కోట్ల విలువైన 370 రుణాలను పునఃసమీక్షించి (రీ-నెగోషియేట్), ఏటా రూ.1,100 కోట్ల చొప్పున మొత్తం రూ.8,269 కోట్ల ఆదా చేశామన్నారు. నిధులు పక్కదారి పట్టడంతో నిలిచిపోయిన 86 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, రూ.29,890 కోట్లు డ్రా చేయగలిగామని తెలిపారు.

సంక్షేమానికి పెద్దపీట.. అభివృద్ధికి బాటలు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ హామీలను నెరవేర్చడంలో వెనకడుగు వేయలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1,49,401 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ.68,296 కోట్లు, తల్లికి వందనం కింద రూ.20,210 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.8,724 కోట్లు అందించామన్నారు. దీంతో పాటు, రెండేళ్లలో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 15,941 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టామని గుర్తుచేశారు.

4, కుటుంబ సాధికారతతో పేదరిక నిర్మూలన

సంక్షేమం అంటే కేవలం డబ్బులు ఇవ్వడమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం 'కుటుంబ సాధికారత మిషన్' ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యానికి ప్రజల భాగస్వామ్యాన్ని జోడించి '4' అనే నూతన విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. 'మార్గదర్శి బంగారు కుటుంబం' (వీడీఖ 10-20) పథకం కింద సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న 10% మంది, వెనుకబడిన 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

అమరావతి, పోలవరం పూర్తి చేసి తీరతాం

అమరావతి ప్రజల రాజధాని అని, అది ఒక సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫేజ్-1 పనుల కోసం ఇప్పటికే రూ.41,000 కోట్లకు పైగా నిధులు సమీకరించామని, త్వరలోనే పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును మార్చి నాటికి పూర్తిచేసి ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ప్రకటించారు. దీనికోసం రూ.12,157 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.

మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ట్రిపుల్ ఇంజన్ వ్యూహం

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'డబుల్ ఇంజన్ సర్కార్ - ట్రిపుల్ ఇంజన్ గ్రోత్' వ్యూహాన్ని అనుసరిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని మూడు ఆర్థిక రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.

1. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ : పోర్ట్ ఆధారిత తయారీ, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేస్తారు. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యం.
2. అమరావతి ఎకనామిక్ రీజియన్: పరిపాలన, నాలెడ్జ్ క్యాపిటల్‌గా, ఏఐ, క్వాంటం, డేటా సెంటర్ల కేంద్రంగా తీర్చిదిద్దుతారు. రూ.6-8 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం.
3. తిరుపతి ఎకనామిక్ రీజియన్ : స్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేస్తారు. రూ.10-12 లక్షల కోట్ల పెట్టుబడులతో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యం.

ముందున్న సవాళ్లు.. భవిష్యత్ ప్రణాళిక

రాష్ట్ర సొంత ఆదాయంలో 98% ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని, ఇది కర్ణాటక (28%), తెలంగాణ (44%)తో పోలిస్తే చాలా అధికమని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాన్ని పెంచుకుంటూ, ఖర్చులను అదుపు చేస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పిపిపి, వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+భీ) ద్వారా మూలధన వ్యయాన్ని పెంచుతామని తెలిపారు. అంతిమంగా రాష్ట్రాన్ని ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజంగా తీర్చిదిద్ది, 'స్వర్ణాంధ్ర విజన్ 2047' సాధించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇరాన్‌తో చర్చలు.. వారికి ఇదే చివరి అవకాశం: ట్రంప్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 04)

అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఇదే వారికి చివరి అవకాశమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్‌ల మద్దతుతో ఇరాన్ అభ్యర్థన మేరకే ఈ చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వైట్‌హౌస్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు."మేం ప్రస్తుతం ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నాం. ఒక మంచి ఒప్పందంపై సంతకం చేయడానికి వారికి ఇదే చివరి అవకాశం. బహుశా మేం ఏదైనా సాధిస్తామని అనుకుంటున్నాను. కఠిన చర్యలు తీసుకునే ముందు వారికి చివరి అవకాశం ఇవ్వాలనుకుంటున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు. చర్చల పురోగతి గురించి ప్రశ్నించగా, "ఈరోజు లేదా రేపు మీకే తెలుస్తుంది... నిర్ణయం త్వరగా వెలువడుతుంది" అని సమాధానమిచ్చారు.చర్చలు రెండు దశల్లో జరుగుతాయని ట్రంప్ వివరించారు. "మొదటి దశలో, రేపటికల్లా హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచే విషయంపై చర్చిస్తున్నాం. రెండో దశలో ఇరాన్ అణు సామర్థ్యంపై మాట్లాడతాం. ఇరాన్ అణు నిరాయుధీకరణ జరిగి తీరాలి. దానికి కొంత సమయం పడుతుంది" అని ఆయన అన్నారు.

అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ తోసిపుచ్చింది. అమెరికాతో ప్రస్తుతం ఎలాంటి చర్చలు జరగడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి సోమవారం టెహ్రాన్‌లో స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి విషయంలో కేవలం ఒమన్‌తో మాత్రమే చర్చలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.దీనికి ముందు, ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఇరాన్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఇరాన్ నేతలు నమ్మశక్యంకాని ద్వంద్వ వైఖరితో ఉన్నారని ఆరోపించారు. "వారే సమావేశం కోసం అడుగుతారు, చర్చలు మొదలవుతాయి. కానీ బయటకు మాత్రం ఎలాంటి చర్చలు జరగడం లేదని గర్వంగా చెబుతారు" అని ట్రంప్ పోస్ట్ చేశారు. ఒకవైపు చర్చలు జరుగుతున్నాయంటూ ట్రంప్ ప్రకటనలు చేయడం, మరోవైపు ఇరాన్ వాటిని ఖండించడంతో అంతర్జాతీయంగా గందరగోళం నెలకొంది.

'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదు: అనగాని

అని ప్రశ్నించారు. గొడ్డలి పార్టీ నేతలకు స్టాన్‌ఫర్డ్ పేరు పలికే అర్హత కూడా లేదని ధ్వజమెత్తారు.మరొకవైపు మంత్రి సవిత మాట్లాడుతూ... రాజధానిని పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, రైతులను, అమరావతి మహిళలను హింసించారని మండిపడ్డారు. ప్రస్తుతం అమరావతిలో దాదాపు 30 వేల మంది కార్మికులతో రాత్రింబవళ్లు పనులు జరుగుతున్నాయని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిలు, మంత్రుల బంగ్లాలు వేగంగా సిద్ధమవుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని తట్టుకోలేకనే వైసీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.

మంత్రి నారాయణను సన్మానించిన క్రెడాయ్ ఏపీ ప్రతినిధులు.. జీవో 161పై హర్షం!

తెలిపి ఘనంగా సన్మానించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగానికి మళ్లీ కొత్త ఊపు వచ్చిందని ఈ సందర్భంగా క్రెడాయ్ ప్రతినిధులు తెలిపారు. డిక్లరేషన్ విధానం అమలు నుంచి సెట్ బ్యాక్‌ల తగ్గింపు వరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు నిర్మాణ రంగానికి ఎంతో మేలు చేశాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ చొరవ వల్లే రియల్ ఎస్టేట్ పరిశ్రమ మళ్లీ వృద్ధి పథంలో పయనిస్తోందని కొనియాడారు.

త్వరలో తిరుపతి, రాజమండ్రి నగరాల్లో నిర్వహించనున్న 'క్రెడాయ్ ఎక్స్‌పో'కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని నారాయణకు ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మాస్టర్ ప్లాన్‌ను త్వరితగతిన ఫైనలైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో క్రెడాయ్ ఏపీ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ దాసరి రాంబాబుతో పాటు పలువురు ప్రతినిధులు ఉన్నారు.

ఒంగోలు కాపునాడు ఆధ్వర్యంలో మండలి వెంకటకృష్ణారావు ఘనంగా జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

ఒంగోలు కాపునాడు కార్యాలయం నందు కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ గాంధీయవాది (దివిసీమ గాంధీ) మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటిసారిగా కూటమి ప్రభుత్వం అయన జయంతి వేడుకలను అధికారికంగా ప్రకటించడం ఎంతో ఆనందదాయకమని ఒంగోలు పార్లమెంట్ కాపునాడు తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు పోగుల మల్లికార్జునరావు, జనరల్ సెక్రెటరీ దాసరి పిచ్చయ్య నాయుడు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈమని మదనమోహన్, ఒంగోలు పార్లమెంట్ జాయింట్ సెక్రెటరీ గారా నారాయణ, కోశాధికారి చంగల్‌శెట్టి సుధాకర్, మార్కాపురం జిల్లా కన్వీనర్ వెలుగోలు కాశీ విశ్వనాధ్, ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ అధ్యక్షులు మేకల నారాయణ, ఒంగోలు నియోజకవర్గ అధ్యక్షులు పోల శీను, ఒంగోలు నియోజకవర్గ యువకాకునాడు, అధ్యక్షులు చెన్ను వెంకట నరేష్, యువకాపునాడు సెక్రెటరీ తోట సురేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆగస్టు 6 నుంచి ప్రచార యాత్రలు

ఆగస్టు 10వ తేదీన కనిగిరిలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 4)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, మార్కాపురం జిల్లా అభివృద్ధి డిమాండ్ల సాధన కోసం సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6వ తేదీ నుండి జరగనున్న ప్రచార యాత్రలనులి ప్రతి గ్రామంలోనూ జయప్రదం చేయాలి. ఆగస్టు 10వ తేదీన కనిగిరిలో జరగనున్న బహిరంగ సభకులి రైతులు, కూలీలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలి. మార్కాపురం జిల్లాకు 10 వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, పొగాకు రైతులను ఆదుకోవాలి. మార్కుఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయాలి మరియు కనీస మద్దతు ధర ప్రకటించాలని, కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాలను కరువు మండలాలుగాలి వెంటనే ప్రకటించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంఎల్ నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు, మండల కార్యదర్శి గులాం హుస్సేన్, గుజ్జుల బాల్‌రెడ్డి, వెలుతుర్ల మీరావలి, గొర్రెముచ్చు తిరుపాలు, ఖాదర్ మస్తాన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.





ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

తెలుగు

ప్రతి వార్త తెలుగు వైపు

తెలుగు దినపత్రిక

05.08.26 బుధవారం

హలో నేను ఎమ్మెల్యే ఆఫీస్ నుండి....!

సచివాలయం ఉద్యోగికి టిడిపి నాయకుడు ఫోన్
అక్రమాలకు సహకరింవలసిందే...!
లేదంటే ఎమ్మెల్యేతో చెప్పాల్సి వస్తుందని హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 4)

హలో నేను ఎమ్మెల్యే ఆఫీసు నుంచి మాట్లాడుతున్నా....పీసీపల్లికి చెందిన నలుగురు పేర్లు నేతన్న సేవా పథకానికి పంపు. లేదంటే ఎమ్మెల్యేకు చెప్పాల్సి ఉంటుంది. నీ ఇష్టం...వెంటనే నేతన్న సేవ జాబితాను ఇన్‌ఛార్జి ఎంపిడిఓ వేణుగోపాల్‌రెడ్డికి పంపు. అక్కడ మేము చూసుకుంటాం అంటూ ఓ టీడీపీ చోటా నాయకుడు ఓ సచివాలయం ఉద్యోగిని ఫోన్‌లో హెచ్చరించిన సంఘటన ఇది. అంతా గాక ఆ సచివాలయ ఉద్యోగి పై పీసీపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళలను దూషించాండంటూ ఫిర్యాదు చేయడం గమనార్హం. వివరాల్లోకి వెళితే పీసీపల్లి పంచాయతీ మాచర్లవారిపల్లెకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి గత వైసీపీ ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా లబ్ధి చేకూరింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్దిదారుల్లో అనుర్హులను గుర్తించే పనిలో ప్రభుత్వ ఉంది. అయితే పీసీపల్లిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనర్హులు అని సచివాలయం ఉద్యోగి ప్రతాప్ ఆచారి ఎక్సెల్ చేయడానికి నిరాకరించాడు. వైసీపీ ప్రభుత్వంలోనే ఒకే కుటుంబానికి చెందిన నలుగురుకు రాగా వారికి ఇప్పుడు నువ్వు ఎందుకు ఎక్సెల్ చేయవని సచివాలయ వెల్ఫేర్ ను టిడిపి నాయుకులు పిలిపించినట్లు సమాచారం. నేను అనర్హులను అర్హులుగా చూపలేనని, నేను చిరు ఉద్యోగిని అని ఆ వెల్ఫేర్ అధికారి చెప్పినా టీడీపీ నాయకులు అర్హులుగా పంపాల్సిందేనని పట్టుబట్టారు. ఆ ఉద్యోగి అనర్హులను అర్హుల జాబితాలో పంపలేనని తేల్చి చెప్పడంతో ఆ నాయకులు మండలంలోని చింతగుంపల్లికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తితో 8886909066 నెంబర్ నుండి వెల్ఫేర్ కి హలో నేను ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్న పీసీపల్లి నాయకులు చెప్పిన ఆ నలుగురు పేర్లను నేతన్న సేవ జాబితాలో పంపాల్సిందేనంటూ ఫోన్‌లో హెచ్చరించాడు. నిజంగా ఎమ్మెల్యే పీఏ అనుకుని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు పేర్లను జాబితాలో పంపితే తను ఉద్యోగం పోతుందని వెల్ఫేర్ ఆచారి నచ్చచెప్పేందుకు ప్రయత్నించాడు. కానీ ఫోన్ చేసిన ఆ వ్యక్తి వారి నలుగురు పేర్ల జాబితాను ఇన్‌ఛార్జి ఎంపిడిఓ వేగోపాల్ రెడ్డి కి పంపుతావా లేక పోతే ఎమ్మెల్యే దగ్గరకు వస్తావా అంటూ ప్రసాద్ అనే వ్యక్తి వెల్ఫేర్ ను బెదిరించాడు. ఆదివారం సాయంత్రం ఈ ఫోన్ రావడంతో ఆందోళన చెందిన ఆ ఉద్యోగి ఎమ్మెల్యేకు అనర్హుల విషయం చెప్పడానికి ఆయన కార్యాలయానికి వెళ్ళాడు. ఎమ్మెల్యే అప్పుడు అమరావతిలో లేకపోవడం, ఫోన్ చేసిన వ్యక్తి ఎమ్మెల్యే కార్యాలయానికి సంబంధించిన వ్యక్తి కాదని తెలుసుకున్నా వెల్ఫేర్ అధికారి ఆచారి అనర్హుల జాబితాను పంపనని తెగేసి చెప్పారు.

వెల్ఫేర్ పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.... ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఫోన్ రాలేదని, ఇది తప్పుడు ఫోన్ కాల్ అని వెల్ఫేర్ అధికారి గుర్తించిన విషయాన్ని టిడిపి నాయకులు గ్రహించారు. ఇక ఎమ్మెల్యే కార్యాలయం నుండి గాని ఎమ్మెల్యే ద్వారా కాని అక్రమాలకు అవకాశం లేదని గ్రహించిన టీడీపీ నాయకులు వెల్ఫేర్ అధికారి ఆచారి పై సోమవారం పీసీపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళలతో ఫిర్యాదు చేయించారు. మాచర్లవారిపల్లికి చెందిన మహిళలను వెల్ఫేర్ అధికారి దూషించాడని, ఆ ఫిర్యాదు సారాంశం.. ఆ ఫిర్యాదు మేరకు సోమవారం సాయంత్రం వెల్ఫేర్ అధికారి ఆచారిని ఎస్ఐ పిలిపించి విచారించారు. అనర్హులను అర్హుల జాబితాలోకి చేర్చనందునే ఈ ఫిర్యాదు చేసిన ఎస్ఐ నరసింహారావు వెల్ఫేర్ అధికారిని పంపించేశారు. అవినీతి అక్రమాలను సహించనని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పదే పదే చెబుతుండడంతో ఎమ్మెల్యే పిఏను, ఎమ్మెల్యే కార్యాలయం నుంచి అంటూ అధికారులకు ఫోన్ చేస్తూ బెదిరిస్తున్న పరిస్థితులు కనిగిరి ప్రాంతంలో జరుగుతున్నాయి.

పీసీపల్లి ఏపిఓ పై ఇటీవల పార్టీ పదువులు ఉన్న ఇద్దరు టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఏపిఓకు ఫోన్ చేయడంతో అక్రమ మస్టర్లకు తాను సహకరించకపోవడం వలనే తన పై ఫిర్యాదులు చేస్తున్నారని ఏపిఓ ఎమ్మెల్యేకు చెప్పారు. విషయం గ్రహించిన ఎమ్మెల్యే పీసీపల్లి టీడీపీ నాయకులను మందలించి పంపారు.

కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం పోలీస్ స్టేషన్‌కు కనిగిరి ఎమ్మెల్యే పిఏ నంటూ భార్యభర్తల కేసు విషయంలో ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. బాధితురాలు కనిగిరి ఎమ్మెల్యేకు ఫోన్ చేసి సర్ మీరు లింగసముద్రం పోలీస్ స్టేషన్‌కు భార్యభర్తల కేసు విషయంలో ఏమైనా ఫోన్ చేశారా అని అడగడంతో తాను గాని, తన కార్యాలయ పిఏ గాని ఎటువంటి ఫోన్ చేయలేదని, అది ఫేక్ కాల్ అని ఆమెకు చెప్పడం జరిగింది.

ఎమ్మెల్యే పిఏ నెంబర్ ఇదే.... కనిగిరి ఎమ్మెల్యే పేరుతో కొందరు అధికారులకు ఫోన్ చేస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి మంగళవారం వెలుగు ప్రతినిధికి తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే పిఏ ఫోన్ నెంబర్ 9999965959 అని ఆ నెంబర్ నుండి ఫోన్ వస్తేనే ఎమ్మెల్యే కార్యాలయం, పిఏ ఫోన్‌గా భావించాలన్నారు. వేరే ఏ ఫోన్ నుండి ఫోన్ కాల్ వచ్చినా నేరుగా సంబంధిత అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళాలని వారు కోరారు.



డీఎస్సీ పై మంత్రి లోకేష్ సవాల్‌కి తోక ముడిచిన జగన్ అండ్ కో

మీడియా ముందు కారు కూతలు కూస్తే సహించేది లేదు
డీఎస్సీ పై వైసీపీ నాయకులు 350 పైగా పిటిషన్లు వేశారు
కోర్టు చేత చివాట్లు తినడం తప్ప ఏం సాధించారు?
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 4)

డీఎస్సీ పై మంత్రి లోకేష్ సవాల్‌కి జగన్ అండ్ కో తోక ముడిచిందని, మీడియా ముందు కారు కూతలు కూస్తే సహించేది లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి, అర్హత వైసిపి నేత ఆదిమూలపు సురేష్ కి లేదన్నారు. డీఎస్సీ పై వైసీపీ నాయకులు 350 పైగా పిటిషన్లు వేశారన్నారు. కోర్టు చేత చివాట్లు తినడం తప్ప *(తరువాయి 4లో...)*



చిరస్థాయిలో జ్ఞాపకం ఉండేలా ఒంగోలు మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకల పై కలెక్టర్ పి రాజాబాబు దిశా నిర్దేశం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 4)

ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 ఏళ్లు అయిన సందర్భంగా నిర్వహించే వేడుకలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయేలా ఉండాలని జిల్లా కలెక్టర్, ఒంగోలు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఈ దిశగా తీసుకోవాల్సిన చర్యల పై *(తరువాయి 4లో...)*

నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

భూ యజమానులకు శాశ్వత భద్రత, హక్కుల రక్షణ
మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 4)

భూ యజమానులకు శాశ్వత భద్రత, హక్కుల రక్షణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. బేస్తవారిపేట మండలం ఒందుట్ల గ్రామంలో భూసర్వే పూర్తి చేసుకున్న రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ రైతుకు తన భూమితో ఉన్న అనుబంధం ఎంతో గొప్పదని, భూ యజమాన్య హక్కులకు ఈ పట్టాదారు పాస్ పుస్తకం అత్యంత తిరుగులేని ప్రామాణిక ఆధారంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కొత్తగా అందిస్తున్న పాస్ పుస్తకాలు సాధారణమైనవి కావని, కరెన్సీ నోట్ల మాదిరిగానే అత్యంత భద్రతా ప్రమాణాలతో, క్యూఆర్ కోడ్, ప్రతి భూకమతానికి సంబంధించిన డిజిటల్ మ్యాప్‌లతో రూపొందించబడ్డాయని తెలిపారు. ఈ పాస్ పుస్తకాలను చిరిగిపోని, నాణ్యమైన పేపర్ పై ముద్రించడమే కాకుండా భూ యజమాని సంతకానికి ప్రత్యేక స్థానాన్ని కేటాయించారని తెలియజేశారు. అంతే కాకుండా, క్యూఆర్ కోడ్ ద్వారా ఫోన్‌లోనే భూ వివరాలను *(తరువాయి 4లో...)*

కూటమి డీఎస్సీ బాధితులకు అండగా నిలుద్దాం

మాజీ ఎమ్మెల్యే అన్నా పిలుపు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 4)

కూటమి ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ 2025 అర్హులైన అభ్యర్థులకు మొండి చేయి చూపి అన్యాయం చేశారని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆరోపించారు. ఉద్యోగ ఎంపిక పరీక్షలో కీలకమైన ప్రశ్నాపత్ర తయారీ ప్రక్రియలో పాల్గొన్న ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి, డిఎస్సీ రాయడం, అందులో ర్యాంక్ రావడం, ఇంటర్వ్యూకు పిలవకపోవడం, అతడు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ఇవన్నీ చూస్తే అందులో ఏదో మతలబు జరిగిందనేది అర్థం కావటం లేదా అని రాంబాబు ప్రశ్నించారు. స్పోర్ట్స్ కోటా ఎంపికలో నిజమైన లబ్ధిదారులకు బదులుగా అనర్హులకు, ఆటలు రానివారికి దక్కడం అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. 20లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఏమీ ఇవ్వకుండా నిరుద్యోగులను ముంచిందన్నారు. కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించక పోవడంతో యాజమాన్యాలు విద్యార్థుల పై ఒత్తిడి పెంచిందన్నారు. ప్రభుత్వ వైఖరితో మోసపోయిన బాధిత వర్గాలకు వైఎస్సార్ సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని, అదే స్ఫూర్తితో స్థానికంగా పార్టీ నాయకులు, *(తరువాయి 4లో...)*

మార్కాపురంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత
ఎస్వికేపీ కళాశాల ప్రాంగణంలో వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన
జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు
జిల్లా కేంద్రంలో తొలిసారి జరుగుతున్న వేడుకలను
వైభవంగా నిర్వహించేందుకు చర్యలు
వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములై
జయప్రదం చేయాలని పిలుపు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 4)

ఈ నెల 15వ తేదీన మార్కాపురం పట్టణంలోని ఎస్వికేపీ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముమ్మర ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. గురువారం జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామి రెడ్డి, డీఎస్పీ నాగరాజు తదితర అధికారులతో కలసి కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో మొదటిసారిగా *(తరువాయి 4లో...)*



కూటమి డీఎస్సీ బాధితులకు అండగా నిలుద్దాం

శ్రేణులు బాధితులకు అండగా నిలిచి పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీబేగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాల మురలీకృష్ణ, మండల కన్వీనర్ చెంచిరెడ్డి, పట్టణ అధ్యక్షులు సలీం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమర్రి శ్రీనివాసరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎస్సీ పై మంత్రి లోకేష్ సవాల్‌కి తోక ముడిచిన జగన్ అండ్ కో

ఏం సాధించారని ప్రశ్నించారు? ఒక అబద్దాన్ని పదే, పదే చెప్తే ప్రజలు నమ్ముతారనుకోవడం వైసీపీ నాయకుల భ్రమ అన్నారు. అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసామన్నారు. వైసీపీ హయాంలోనే గ్రూప్ 1 ఉద్యోగాల్లో అవినీతికి పాల్పడి అర్హులైన వారికి అన్యాయం చేశారన్నారు. వైసీపీ పాలనలో విద్యా రంగాన్ని నాశనం చేశారన్నారు. నేడు మంత్రి లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి పేద విద్యార్థులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే వైసీపీ విమర్శలు చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి మాట్లాడే ముందు వైసీపీ నాయకులు తమ స్థాయి తెలుసుకోవాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

చిరస్థాయిలో జ్ఞాపకం ఉండేలా ఒంగోలు మున్సిపాలిటీ 150 ఏళ్ల



అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి వీటిపై చర్చించారు. పుస్తక ప్రదర్శనలు, ఆర్ట్ గ్యాలరీలు, హెరిటేజ్ వాక్, ప్రముఖుల చిత్రాలతో ఫేమ్ వాల్ ఏర్పాటు, ప్రత్యేక సావనీర్ ఆవిష్కరణ, మహిళలకు, యువతకు, విద్యార్థులకు ఒంగోలు ఘన చరిత్రను విభిన్న కోణాలలో తెలిపేలా పోటీలు, షార్ట్ ఫిల్మ్‌లు, ప్రత్యేక డాక్యుమెంట్ల రూపకల్పన కాంపిటీషన్స్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన చెప్పారు. 'ఫిట్ ఒంగోలు' పేరుతో నగర పరిధిలో 150 ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ళలో ప్రత్యేక స్మారకాలు నిర్మించడంపైనా దృష్టి సారించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులతో ఈ ప్రణాళికను రెండు మూడు రోజుల్లో ఆవిష్కరించేలా దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, మున్సిపల్ ఇంజనీర్ యెషయా, డీఈఈ పద్మజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



ఎప్పటికప్పుడు సరిచూసుకునే డిజిటల్ సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందని వెల్లడించారు. రీ సర్వే పైలట్ ప్రాజెక్ట్ కింద ఒందుట్ల గ్రామంలోని భూములను అత్యంత పారదర్శకంగా సర్వే చేశామని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని మొత్తం 384 ఖాతాలకు గానూ 346 ఖాతాలకు (95.60%) సంబంధించిన పాస్ పుస్తకాలను సిద్ధం చేసి పంపిణీకి అందించినట్లు వెల్లడించారు. వివాదాలు లేని, స్పష్టమైన రికార్డులు కలిగిన భూములకు సంబంధించిన పుస్తకాలు సిద్ధమయ్యాయని, జాయింట్ ఎల్పీఎమ్‌లు (జేశీఅఖ్ స్రూవీం), కుటుంబ, అన్నదమ్ముల వివాదాలు లేదా క్రయవిక్రయాల్లో పెండింగ్ ఉన్న కేవలం 17 ఖాతాలను కూడా త్వరలోనే పరిష్కరించి 100% మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ రీ సర్వే ద్వారా ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూమి, దేవాదాయ, ఎండోమెంట్ భూముల వివరాలు అత్యంత స్పష్టంగా నిర్ధారణ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, గ్రామానికి చెందిన రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గురవయ్య కిడ్నాప్ దాడి కేసులో పూర్వపు తాలూకా ఎస్ఐ ఫణిభూషణ్, అగ్రకుల దుండగులను అరెస్టు చేయాలి

విచారణ జరిపి చర్యలు తీసుకోని దర్శి డిఎస్పి బాల మురళి కృష్ణ
ఒంగోలు డిఎస్పీని మార్పించి దర్శి డిఎస్పీకి విచారణకిచ్చినా
ఎస్సీ, ఎస్టీ కేసులో అలసత్వం
దళిత నేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

గోగుల గురవయ్య అను రియల్ ఎస్టేట్ వ్యాపారిని పోలీస్ స్టేషన్ పిలిపించి అగ్రకుల ముద్దాయిలకు అప్పగించి దాడికి కారకుడైన పూర్వపు తాలూకా ఎస్సై ఫణిభూషణ్ , అగ్రకుల కుల కిడ్నాపర్లు అర్సపల్లి శ్రీనివాసరావు ఆంజనేయులు అని వారిని వెంటనే అరెస్టు చేయించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు మంగళవారం స్థానిక దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం వద్ద గురవయ్య ఎస్సీ ఎస్టీ కేసులో ముద్దాయిలను అరెస్టు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ గోగుల గురవయ్య అను దళితుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ అర్సపల్లి శ్రీనివాసరావు అను వ్యాపారి దగ్గర డబ్బులు తీసుకున్న వివాదంలో అప్పటి తాలూకా సిఐ జూన్ 11వ తేదీన పోలీస్ స్టేషన్కు పిలిపించాడన్నారు. గురవయ్య పోలీస్ స్టేషన్కు వచ్చిన తర్వాత బయటకు వెళ్లి మాట్లాడుకోమని అర్సపల్లి శ్రీనివాసరావు మరియు అతనితోపాటు వచ్చిన ఆంజనేయులు తను వారితోటి బయటికి పంపించాడు అంతట వారు గురవయ్యను కారులో ఎక్కించుకొని మంగమూరు రోడ్డు వైపు తీసుకెళ్లి వారితో గుద్ది చంప పోయారు, కత్తులతో కూడా దాడి చేయపోయారు మధ్యలో తాలూకా ఎస్సై ఫణిభూషణ్ తన స్టేషన్లో పనిచేసే మాకినేని కిషోర్ అనే కానిస్టేబుల్ ను మంగమూరు రోడ్డులో ఉన్న గురవయ్య వద్దకు పంపించాడు త్వరగా సెటిల్మెంట్ చేసుకొని పోలీస్ స్టేషన్ కు రావాలని నిందితులకు చెప్పి కానిస్టేబుల్ కిషోర్ వెళ్ళిపోయాడు. అప్పుడు గురవయ్య చేత ప్రామిసరీ నోట్లు స్టాంపు కాగితాల పైన సంతకాలు చేయించుకున్నారు. అప్పుడు పోలీస్ స్టేషన్ దగ్గర నుండి వీరిని ఫాలో అయిన దళిత యువకులు కొందరు అలాగే మంగమూరు నుండి బంధువుల ఇంటికి వెళ్లి వస్తున్న దళిత మహిళలు కొందరు వీరిని అడ్డగించగా వారిని కూడా తాలూకా ఎస్ఐ పనిభూషణ్ అండతో అగ్రకుల వ్యాపారులు కులం పేరుతో దూషించి అవమానించి బెదిరించారు. అంతట గురవయ్యను గవర్నమెంట్ హాస్పటల్ లో చికిత్స కొరకు చేర్పించారు. కానీ




అక్కడ అవుట్ పోస్టు ఏఎస్ఐ రవికుమార్ తాలూకా ఎస్ఐ తో ఫోన్లో మంతనాలు జరిపి గురవయ్య స్టేట్మెంట్లో చెప్పిన తాలూకా ఎస్ఐ పనిభూషణ్, కానిస్టేబుల్ మాకినేని కిషోర్ పేర్లు తీసివేసి నిద్రమత్తులో గాయాలతో బాధపడుతున్న గురవయ్య చేత సంతకం చేయించుకున్నాడు. జూన్ 20వ తేదీన తాలూకా ఎస్సై పనిభూషణ్ బాధితుడైన గోగుల గురవయ్య రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు కు విషయాలు మొత్తం ఫిర్యాదు చేశారు. ఈ ఘటన 332/26 ఎస్సీ, ఎస్టీ కేసు గా ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో నమోదు అయినది. ఈ కేసును జిల్లా ఎస్పీ ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావుకు విచారణ కొరకు అప్పగించారు. కానీ ఈ కేసులో తాలూకా ఎస్ఐ ఫణి భూషణ్, కానిస్టేబుల్ మాకినేని కిషోర్లు కమ్మ కులానికి చెందినవారైనందున తనకు న్యాయం జరగదని ఈ కేసులో దర్శి డిఎస్పి ని విచారణ అధికారిగా నియమించాలని జిల్లా ఎస్పీకి జూన్ 30వ తేదీన గోగుల గురవయ్య ఫిర్యాదు చేశాడు. అంతట ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు జులై 17వ తేదీన ఈ కేసు నుంచి ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావును తొలగిస్తూ విచారణ అధికారిగా తొలగిస్తూ దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణను విచారణ అధికారిగా నియమిస్తూ మెమో ఇచ్చారు అంతట దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ గత నెల 25వ తేదీన గోగుల గురవయ్య కేసును కొంతమంది సాక్షులను విచారించారు. ఎస్సీ ఎస్టీ కేసు నమోదైన రెండు నెలల్లో కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేయవలసి ఉందన్నారు. దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ పై కూడా అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు ఒత్తిడి తెచ్చి విచారణ ముందుకు సాగకుండా తమ సామాజిక వర్గానికి చెందిన ఎస్సై ఫణిభూషణ్ కానిస్టేబుల్ ను రక్షించేందుకు గొడుగు పడుతున్నారన్నారు. కావున కిడ్నాపు గురైన గోగుల గురవయ్య ఎస్సీ ఎస్టీ కేసులో అప్పటి తాలూకా ఎస్సై ఫణి భూషణ్ కానిస్టేబుల్ కిషోర్లతో పాటు అగ్రకుల ముద్దాయిలు అర్సపల్లి శ్రీనివాసరావు ఆంజనేయులను దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ చే త్వరగా అరెస్టు చేయించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును దళిత నాయకులు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కార్యదర్శి కాకుమాను రవి మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పట్రా బంగారం మేడికొండ మురళి తదితరులు ఉన్నారు.

మార్కాపురంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ వేడుకలను ప్రజలంతా గుర్తుంచుకునేలా, అత్యంత వైభవోపేతంగా జరిపేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల సంక్షేమ, అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన, విద్యార్థులతో ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్న రీతిలో రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసే పురప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన తాగునీరు, నీడ, పారిశుధ్యం, భద్రత, ట్రాఫిక్ మళ్లింపు మరియు వినపి, మీడియా సీటింగ్ ప్రాంగణాలను సక్రమంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చారిత్రాత్మకమైన ఈ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలలో ప్రజలందరూ విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) సుబ్బారావు, డ్వామా పీడీ సువార్త, ఐసిడిఎస్ ఇంచార్జ్ పీడీ పద్మావతి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, తహసీల్దార్ చిరంజీవిలతో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ఓటరు జాబితాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 4)

మార్కాపురం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం విజయ సునీత మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులకు పిజిఆర్ఎస్ హాలు నందు ముసాయిదా ఓటరు జాబితాలను పంపిణీ చేశారు. మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.

కోడి పందెం పై జిల్లా టాస్క్ ఫోర్స్ దాడి

పోలీస్ అదుపులో 8 మంది పందెం రాయుళ్ళు
నగదు, సెల్ ఫోన్‌లు, మోటార్ సైకిళ్లు స్వాధీనం
జూదం, కోడి పందెం, మాదక ద్రవ్యాలు
చెలామణి చేస్తే కఠిన చర్యలు తప్పవు
జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 4)

జూదం కోడి పందెం మాదక ద్రవ్యాల చెలామణి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినా పందెం రాయుళ్ళు పెడచెవిన పెట్టడంతో కోడి పందెం నియంత్రణ టాస్క్ ఫోర్స్ మంగళ వారం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో దాడులు చేపట్టింది. జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు ఆదేశాలు ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జిల్లా టాస్క్ ఫోర్స్ పెట్టిన నిఘా లో అందిన సమాచారం తో టాస్క్ ఫోర్స్ బృందం దాడులు చేపట్టింది. ఈ దాడికి సిఐ కమలాకర్, ఎస్ఐ చెంచయ్య, ఎ ఎస్ఐ మహబూబ్ బాషా తమ బృందంతో రంగంలో దిగారు. సింగరాయకొండ పోలీస్ పరిధిలోని బంగినపల్లి గ్రామ శివారులోని ఉప్పుకొటారు పొలాల్లో పేకాట ఆడుతున్న శిబిరం పై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పందెం రాయుళ్ళతో పాటు వారి వద్ద నుండి రూ.12,200 నగదు, ఆరు సెల్ ఫోన్లు, రెండు మోటారు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నేరం పై వారి మీద కేసు నమోదు చేశారు. అదుపులోకి తీసుకున్న పందెం రాయుళ్ళు, వారి వద్దనుండి స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్‌లు, మోటార్ సైకిళ్లను పేకాట నియంత్రణ టాస్క్ ఫోర్స్ అధికారులు సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో పప్పగించారు.



పారిశుద్ధ్యం నిర్వహణ పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 4)

మండలంలోని విప్పగుంట గ్రామంలో మంగళవారం డిఎల్‌డిఓ పి నాగమణి చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ వ్యర్థాల వర్గీకరణ నిర్వహణ తీరును పరిశీలించి చెత్త సంపద కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని క్లాస్ మిత్రులకు సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. తదుపరి పొన్నలూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు కార్యాలయ నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో వెంకట్రావు, నారాయణ, భారతి, సురేంద్ర, ఉన్నం కొండలరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ టౌన్‌గా కందుకూరు
రూ.120 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)
రెండేళ్ల నమ్మకం–అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 16వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యుదయ స్కూల్, తేలప్రోలు వారివీధి, గ్రంథాలయం ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఈ రెండేళ్లలో మున్సిపాలిటీ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని, మునిసిపాలిటీలో రోడ్ల విస్తరణ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా ట్రాఫిక్ నివారణకు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, అన్ని వార్డుల్లో పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. మున్సిపాలిటీలో రూ.120 కోట్లతో పనులు జరగడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మంత్రి నారాయణ గారి సహకారం ఎంతో ఉందన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపడం ద్వారా వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తాము తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. అమృత్ 2.0 పథకం ద్వారా శివారు ప్రాంతాలకు త్రాగు నీటి సరఫరా, మురికి నీటిని వాడుక నీటిగా మార్చే ఎస్టిపి ప్లాంట్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పురాతన డ్రైనేజీ కాలువల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు రూ.10 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు నాగేశ్వరరావు చెప్పారు. రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు

పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ కు అనుగుణంగా ప్రణాళికలు
ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడి



పెద్దఎత్తున జరుగుతాయని, మొత్తంగా కందుకూరు పట్టణాన్ని మోడల్ టౌన్ గా మార్చేంతవరకు 24 గంటలు కష్టపడుతూ ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ పథకాలు, ఆరోగ్య ఇబ్బందులు తెలుసుకుంటూ ఎమ్మెల్యే గారి పర్యటన సాగింది. చిరునవ్వులు, పలకరింపులతో సుమారు 50 ఇళ్లకు వెళ్లిన ఆయన ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎలా ఉన్నారని యోగక్షమాలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మున్సిపల్ డిఈ గణపతి, వార్డు అధ్యక్షులు కొత్త నరేంద్ర, ఏఎంసి డైరెక్టర్ కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, అన్న క్యాంటీన్ సభ్యులు కాకుమాని ప్రవీణ్, కంకణాల వెంకటేశ్వర్లు, ఇస్కాల మధు, ఇన్నమూరి నరసింహం, వాసు, అల్లూరయ్య, చిట్టి, సుబ్బరాయుడు, రామకృష్ణ, తోట సురేష్, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డెళ్ళ రవిచంద్ర, యూనిట్ ఇంచార్జి కోటపూరి శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర కమిటీ నాయకులు బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజవర్గ కమిటీ నాయకులు కల్లూరి శైలజ, అల్లం వెంకటేశ్వర్లు, రాయపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.







రజక పాలెంలో కొలుపులలో మాజీ ఎమ్మెల్యే బుర్రా





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 4)
కందుకూరు టౌన్ పడమట రజక పాలెంలో కొచ్చర్ల వారి ఆహ్వానం మేరకు కొచ్చర్ల వారి అయ్యగారు-అమ్మగారు కొలుపులలో మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సుంకేసులలో తల్లిపాల వారోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 4)
ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాల సందర్భంగా దోర్నాల ప్రాజెక్టు పరిధిలోని పెద్దారవీడు మండలం సుకేసుల అంగన్‌వాడీ 3లో సిడిపిఓ ఎ క్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే ముర్రి పాలు ఇవ్వడంవల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. బిడ్డ జన్మించినప్పటి నుంచి ఆరు నెలల వయస్సువరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. నీటి తో సహా ఇతర ఎలాంటి ఆహారం లేదా ద్రవపదార్థాలు ఇష్టకూడదు అని సూచించారు. ముర్రుపాలు శిశువుకు రోగ నిరోధకశక్తిని పెంచడంతోపాటు మేథోవికాసాన్ని మెరుగుపరుస్తాయని వివరించారు. బిడ్డకు రెండేళ్ళ వయస్సు వచ్చేంతవరకు అనుబంధంహారాతో పాటు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు బిడ్డకు తొలి టీకా అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎ లక్ష్మీబాయి, సూపర్ వైజర్ వి లక్ష్మిదేవి, అంగన్‌వాడీ కార్యర్తలు భారతి, ప్రవంతి, జి రాజ్యలక్ష్మి, జయంతి, కొండమ్మ, నాగత్నమ్మ, తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

శరవేగంగా నూతన హోమియో భవన నిర్మాణ పనులు



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 4)
పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ఆధ్వర్యంలో మంజూరైన పదిలక్షల జడ్పీ నిధులతో, ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు, జిల్లా ఆయుష్ ఆటిజం సెల్ నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ పర్యవేక్షణలో శరవేగంగా జరుగుతున్న నూతన ప్రభుత్వ హోమియో వైద్యశాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ జరుగుతున్న నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఇంజనీరింగ్ మరియు కన్స్ట్రక్షన్ సిబ్బంది సమన్వయంతో వ్యవకరించాలని, అలాగే భవన నిర్మాణంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఉండేవిధంగా చూడాలని సూచించారు. అనంతరం జరుగుతున్న నిర్మాణ పనులను గూర్చి ఉన్నతాధికారులకు ఫోన్లో వివరించారు. ఈ సందర్భంగా కొల్లవారి పాలెం బిల్డింగ్ కాంట్రాక్టర్ రావి శ్రీనివాసరావు స్పందిస్తూ ఇక్కడ పైల్స్ కోసం తీస్తున్న 13 అడుగులు లోతైన గోతుల్లో నీళ్లు ఎక్కువ ఊరతున్నాయని, ఆ నీటిని అప్పటికప్పుడే మోటార్ సాయంతో తొలగిస్తూ, చాకచక్యంగా ఎలాంటి లోపాలు జరగకుండా ఇంజనీరింగ్ సిబ్బంది సహకారంతో కాంక్రీట్తో బలమైన పునాదులు వేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది అంకమ్మరావు, వెంకటేష్, గ్రామ పెద్దలు పాలేరు శ్రీనివాసరావు, కన్స్ట్రక్షన్స్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ క్రైస్తవ సమాధుల తోటకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హామీ

వెంటనే అంచనాలు తయారు చేయాలని పంచాయతీ రాజ్ డిఈఈ కి మంత్రి ఆదేశం

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన 'ది' సింగరాయకొండ క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ డెవలప్మెంట్ అసోసియేషన్' నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)
సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని వారి క్యాంపు కార్యాలయంలో "ది సింగరాయకొండ క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ డెవలప్మెంట్ అసోసియేషన్" ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరాయకొండ గోదగట్లవారిపాలెం ఎదురుగా ఉన్న క్రైస్తవ సమాధుల స్థలం (బరియల్ గ్రౌండ్) చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల ఎదురవుతున్న సమస్యలపై మంత్రిగారికి వినతిపత్రం అందజేశారు. గతంలో 2018లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రూ.10 లక్షల నిధులతో ఈ సమాధుల తోటకు తూర్పు వైపున గేటుతో కూడిన కాంపౌండ్ వాల్ నిర్మించిన విషయాన్ని ప్రతినిధులు గుర్తుచేశారు. ప్రస్తుతం మిగిలిన ఉత్తరం, దక్షిణం, పడమర వైపుల గోడలు లేకపోవడం వలన అగంతకులు మట్టి తవ్వుకుపోవడం, చెత్త మరియు పశువుల కళేబరాలు వేయడం వలన పవిత్రమైన సమాధులు ధ్వంసమవుతూ దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారు స్పందిస్తూ... త్వరలోనే మిగిలిన మూడు వైపుల కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని మంజూరు చేసి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ పనులకు సంబంధించి తక్షణమే అంచనాలు (ఎస్టిమేషన్) సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ డి.ఇ.ఇ ని ఆదేశించారు. తమ వినతిపై తక్షణమే స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినందుకు గాను మంత్రికి అసోసియేషన్ నాయకులు, క్రైస్తవ సోదరులు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు .కొల్లా శ్రీనివాసరావు (అధ్యక్షులు), బుదాల భరత్ కుమార్ (ఉపాధ్యక్షులు), మార్లపూడి జాన్సన్ (కార్యదర్శి), ఎడారా సాల్మన్ రాజు (జాయింట్ సెక్రటరీ), 5 మల్లెల సైమన్ బాబు (కోశాధికారి), గూడపాటి అరుణ్ కుమార్ (ఈసీ మెంబర్), రవి గోవిందస్వామి (ఈసీ మెంబర్), రేనామల జయకుమార్ (ఈసీ మెంబర్), నల్లమోతు చిన్న నరసయ్య (ఈసీ మెంబర్) తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి
జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ ఎ సూర్యకుమారి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)
ఒంగోలు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రకాశం జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ ఎ సూర్యకుమారి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో పాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోల్ అబ్జర్వర్ ఎ సూర్యకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 'స్పెషల్' ఓటరు అవగాహన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, ఓటు ప్రాముఖ్యతను ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్, డిగ్రీ, నర్సింగ్ కళాశాలల్లో యువతను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్ల నమోదును పెంచడంతో పాటు, 17 సంవత్సరాలు పూర్తయిన భవిష్యత్ ఓటర్ల వివరాలను కూడా ముందస్తుగా ఎంట్రీ చేయించాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడంపై జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీమతి సూర్యకుమారి స్పష్టం చేశారు. సమాజంలో అత్యధిక సార్లు ఓటు వేసిన పాత తరం, సీనియర్ ఓటర్లను 'స్పీవ్' కార్యక్రమాలకు ఆహ్వానించి, వారి అనుభవాల ద్వారా కొత్త ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా రాజ్యాంగ విరుద్ధంగా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉండకూడదని, మ్యాపింగ్ విఫలమైన ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో అత్యుత్తమంగా పనిచేసిన బూత్ స్థాయి అధికారులను గుర్తింపుగా సత్కరించాలని, వారి వివరాలను సర్వీస్ రికార్డులలో కూడా నమోదు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రస్తుతం 90.92 శాతం (12,71,977) పూర్తి అయిందని వెల్లడించారు. మిగిలిన 9.08 శాతం డేటాలో మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు తరలివెళ్లిన వారు, ద్వంద్వ ఓటర్లు (డబుల్ ఎంట్రీలు) కలిపి మొత్తం 1,27,029 కేసులు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా మ్యాపింగ్ లోపాలు, సరిదిద్దుబాట్లు, అందుబాటులో లేని వారు (ఆబ్సెంట్) మొత్తం 1,96,341 మంది ఉన్నారని, వీరందరికీ నోటీసులు జారీ చేసి, ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లచే క్షేత్రస్థాయి విచారణ చేపట్టి కేవలం అర్హులైన వారిని మాత్రమే ఓటర్ల జాబితాలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి స్పీకింగ్ ఆర్డర్ జారీ చేస్తూ పారదర్శకంగా తొలగింపులు, చేర్పులు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే జూలై 31, 2026 నాటికి ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీల సౌకర్యార్థం (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డ్యూప్లికేట్) జాబితాను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామని, ఎవరైనా సరిచూసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన ఓటర్ల సమగ్ర పరిశీలన కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా జరిగిందని సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దళిత కాలనీల సమస్యలపై పోరాటం ఉధృతం

సమస్యల పరిష్కారానికి 24న కలెక్టరేట్ వద్ద ధర్నా
ఒంగోలు 26 దళిత కాలనీల సర్వేలో
వెలుగుచూసిన వివక్ష, మౌలిక వసతుల కొరత
60 రకాల సమస్యలను గుర్తించిన ప్రజాసంఘాలు
ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తాం
కమిషనర్ టి వెంకటకృష్ణయ్య





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఒంగోలు నగరంలోని దళిత కాలనీల్లో కుల వివక్ష, మౌలిక వసతుల కొరత, సామాజిక అసమానతలు యథాతథంగా కొనసాగడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని ప్రజాసంఘాల నాయకులు మండిపడ్డారు. దళితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ కార్యాచరణ చేపట్టాలని, ఈ నెల 24న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో కేవీపీఎస్, సీఐటీయూ, ఐద్వా, నగర అభివృద్ధి కమిటీ తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ టి. వెంకటకృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడుతూ నగరంలో భారీ భవనాలు, విలాసవంతమైన కాలనీలు, విశాల రహదారులు నిర్మించడం మాత్రమే అభివృద్ధి కాదన్నారు. మురికివాడలు, శివారు ప్రాంతాలు, దళిత కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనలో తీవ్ర అసమానతలు కొనసాగుతున్నాయని అన్నారు. శివారు కాలనీల్లో ప్రభుత్వ పాఠశాలలు లేక పేద పిల్లలు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. మూడున్నర దశాబ్దాలుగా నగరంలో కాయకష్టం చేసుకుంటూ జీవిస్తున్న వేలాది నిరాశ్రయులకు గత ప్రభుత్వం పంపిణీ చేసిన 20 వేల ఇళ్ల స్థలాల పట్టాలు ఆచరణలో ప్రయోజనం లేకుండా పోయాయని విమర్శించారు. ఎన్నికల హామీ అయిన రెండు సెంట్ల ఇళ్ల స్థలాల పంపిణీ అమలు కాలేదని, టిడిపి హయాంలో చేపట్టిన టిట్కో ఇళ్ల పంపిణీ కూడా నేటికీ ప్రశ్నార్థకంగానే ఉందని, అనర్హుల పేరుతో 500 పేర్లు తొలగించారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నిలిచిపోవడంతో పాటు ప్రైవేటు రంగంలోనూ వివక్ష కారణంగా యువత షాపింగ్ మాల్స్, స్విగ్గీ, జొమాటో వంటి అసంఘటిత రంగాల్లో అతి తక్కువ వేతనాలతో పనిచేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి, మౌలిక వసతులు కల్పించినప్పుడే సమాన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సీఐటీయూ నాయకులు ఘట్టమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో పదేళ్ల క్రితమే 75 సెంట్ల భూమిని స్మశానానికి కేటాయించినప్పటికీ ఇప్పటికీ దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గుర్రం జాషువా, ఎన్టీఆర్ కాలనీల ప్రజలు అంత్యక్రియల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. కాలనీల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, కొప్పోలు చెరువుల్లో ఆక్రమణలు, అక్రమ మట్టి తవ్వకాలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఆరోగ్యశ్రీ సేవల పరిమితులు, ఉపాధి అవకాశాల కొరతతో యువత అసంఘటిత రంగంలో అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు.

సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తాం...

వినతిపత్రం స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ టి. వెంకటకృష్ణయ్య నగరంలోని దళిత కాలనీల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అన్ని శాఖల అధికారులతో సంయుక్త సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి కార్యాచరణ చేపడతామని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ వంటి అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీర్ యేసయ్య, హెల్త్ ఆఫీసర్‌లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తంబి శ్రీనివాసులు, టి. మహేష్, సయ్యద్ హుస్సేన్, దామ శ్రీనివాసరావు, దారా వెంకటేశ్వర్లు మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి. రమేష్, కేవీపీఎస్ నాయకులు ఆర్. శ్రీనివాసరావు, నగర అభివృద్ధి కమిటీ నాయకులు టి. భక్తసింగ్ రాజు, ఐద్వా నాయకులు రాజ్యలక్ష్మి, సీఐటీయూ నగర కో-కన్వీనర్ బివి రావు, వై రవి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ జిల్లా అధ్యక్షులు జి. శేషయ్య, వి. మాలకొండయ్య, టి. దాసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం
ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 4)

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం మండాది సచివాలయ ప్రాంగణంలో మండల రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో చేపట్టిన రీ-సర్వే ద్వారా దాదాపు 1,395 మంది రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో రైతాంగం సమస్యలను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. దాదాపు 33 రకాల రైతు సంక్షేమ పథకాలను అటకెక్కించి, చోద్యం చూశారని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి, సర్వే రాళ్లపై, పట్టదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకుని రైతుల ఆస్తులను తాకట్టుపెట్టాలని కుట్ర చేశాడని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకొచ్చి.. మీ భూమి మీ హక్కు నినాదంతో రైతుల భూములను పరిరక్షిస్తున్నారని చెప్పారు. దశాబ్దాల కల వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం పనులు వేగం పుంజుకుంటున్నాయని.., ఇప్పటికే రూ.80 కోట్లతో ఫారెస్ట్ క్లియరెన్స్ కు, భూ సేకరణకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. మరోవైపు నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వచ్చే ఏడాది నాటికి ప్రతి ఇంటికి కులాయి ద్వారా శుద్ధ జలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.క్షమారాణి, డిప్యూటీ తహశీల్దార్ కేతావత్ రాజశేఖర్ నాయక్, ఆర్.ఐ లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, ఎంపీపీ సంజీవ్ రెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, గుజ్జుల పాపిరెడ్డి, వజ్రం నాయక్, రెడ్యా నాయక్,చెన్నారెడ్డి, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేవలం గంటలో రూ.1.90 లక్షల ఎల్ఐసీ మరణ క్లెయిమ్ సెటిల్

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎల్ఐసీ గిద్దలూరు శాఖ

(షణ్ముఖ వెలుగు, కంభం ఆగష్టు 4)

మార్కాపురం జిల్లా చిన్న కందుకూరు గ్రామానికి చెందిన అరేపల్లి ఇందిరా దేవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆమె ఎల్ఐసీ గిద్దలూరుశాఖ పరిధిలో ఎం మొగల్ హుస్సేన్ బేగ్ (ఎల్ఐసీ బేగ్) ఏజెన్సీ ద్వారా జీవిత బీమా పాలసీ తీసుకున్నారు. ఆమె మరణానంతరం అవసరమైన క్లెయిమ్ పత్రాలను కుటుంబ సభ్యులు ఎల్ఐసీ గిద్దలూరు శాఖకు సమర్పించగా కేవలం ఒక గంటలోనే రూ.1,90,665 మరణ క్లెయిమ్‌ను సెటిల్ చేసి, బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ క్లెయిమ్‌ను అత్యంత వేగంగా పరిష్కరించడంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ షేక్ కరీముల్లా, క్లెయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రంగన్న ప్రత్యేక చొరవ చూపగా, మొత్తం క్లెయిమ్ ప్రక్రియను ఎం. రసూల్ బేగ్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ అధికారులు మాట్లాడుతూ, అనుకోని అత్యవసర పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భరోసా అందించేది జీవిత బీమానేనని, ప్రతి కుటుంబం తగిన జీవిత బీమా రక్షణ కలిగి ఉండాలని సూచించారు. కేవలం గంటలోనే మరణ క్లెయిమ్‌ను సెటిల్ చేయడం ద్వారా ఎల్ఐసీ గిద్దలూరు శాఖ తన వేగవంతమైన, పారదర్శకమైన సేవలను మరోసారి నిరూపించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఆరోగ్యానికి, ప్రాణ రక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. మంగళవారం నాడు కొండేపి నియోజకవర్గం, టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గత జులై 23న మంజూరైన ఆర్థిక సాయానికి సంబంధించి, కొండేపి నియోజకవర్గానికి చెందిన మొత్తం 65 మంది లబ్ధిదారులకు గాను 57 లక్షల 05 వేల 412 రూపాయల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు మరియు ఎల్.ఓ.సి పత్రాలను పంపిణీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందులో 14 మందికి ఎల్.ఓ.సి రూపంలో, 51 మందికి చెక్కుల రూపంలో సాయం అందిందన్నారు. ఇప్పటివరకు కొండేపి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1,958 మంది బాధితులకు 16 కోట్ల 54 లక్షల 34 వేల 699 రూపాయల ఆర్థిక సాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించి వారి కుటుంబాలకు కొండంత అండగా నిలిచామని ఆయన వివరించారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. పేదరికం ఏ ఒక్కరి వైద్యానికి అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ, ఉచిత మరియు నాణ్యమైన వైద్య సేవలు పేదలకు అందేలా చూస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా, సంజీవని పథకం ద్వారా ఇంటి వద్దకే ముందస్తు ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందులు మరియు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని మంత్రి కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పన, నిరంతరం మందుల లభ్యత, మరియు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా కొండేపి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 4)

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 51వ బూతులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసులు పాల్గొని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమాన్ని అభివృద్ధిని పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసులు, ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వ కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా), బీసీ సెల్ నాయకులు సోమయ్య, వేల్పుల భూపాలుడు, బూత్ కన్వీనర్ కాకర్ల రవి, పాండు, ఐటిడిపి అధ్యక్షుడు ఫయాజ్, విజయ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో
శ్రీ హర్షిణి విద్యాసంస్థల విద్యార్థుల ప్రతిభ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఏప్రిల్ 2026 నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో శ్రీ హర్షిణి విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంఎస్‌సి కంప్యూటర్ సైన్స్ విభాగంలో కాకి పద్మావతి (2402810016) ఎస్‌జీపీఏ 8.90తో ప్రథమ స్థానం, నంబూరి శ్రీ లక్ష్మి (2402810031) ఎస్‌జీపీఏ 8.79తో ద్వితీయ స్థానం సాధించారు. ఎంఎస్‌సి గణితశాస్త్రం విభాగంలో సంగాని రమ్య (2402812020), ఎస్‌జీపీఏ 8.33తో ప్రథమ స్థానం, కొర్లపాటి కీర్తి చందన (2402812011) ఎస్‌జీపీఏ 8.30తో ద్వితీయ స్థానం పొందారు. ఎంఎస్‌సి ఫిజిక్స్ విభాగంలో దమ్ము లక్ష్మీ సాయి (2405515001) ఎస్‌జీపీఏ 8.51తో ప్రథమ స్థానం, పాలడుగు జ్యోతి (2405515008)ఎస్‌జీపీఏ 8.50తో ద్వితీయ స్థానం సాధించారు. ఎంఎస్‌సి ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో పల్లపాటి ప్రవల్లిక (2405614019) ఎస్‌జీపీఏ 8.46తో ప్రథమ స్థానం, బట్టు లక్ష్మీ భవాని (2405614001) ఎస్‌జీపీఏ 7.88తో ద్వితీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాలల డీన్ దాది ఆంజనేయులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం కందుల విగ్నేష్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 4) మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారులు యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి పొదిలి మండలంలోని నందిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎద్దు బాలస్వామి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం వారి భౌతికయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఇంటింటికీ టీడీపీ ప్రచారంలో దూసుకుపోతున్న గౌతమ్





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 4) టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గంలో చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం, ప్రతి ఇంటికీ జూలకంటి ప్రచార కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గౌతమ్ జూలకంటి దూసుకుపోతున్నారు. మంగళవారం పట్టణంలోని 26వ వార్డు నందు తన 8వ రోజు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. వారం రోజులు పాటు చేస్తున్న ఇంటింటి ప్రచారంలో యువ నాయకులు ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వం ఏఏ పథకాలకు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిందో అర్థమయ్యేలా వివరిస్తూ సంబంధిత కరపత్రాలను అందజేస్తున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలను, కూటమి పార్టీల శ్రేణుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజా సంక్షేమానికి, ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో వివరిస్తూ, నియోజకవర్గంలో ఇప్పటికి వేల కోట్ల నిధులను కేటాయిస్తున్నారని, అందుకు తగ్గట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రజాశ్రేయస్సుకు పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తున్నారని ప్రచారంలో హైలెట్ పాయింట్స్ రేజ్ చేసి ప్రజలతో మమేకం అవుతున్నారు. 26వ వార్డు నందు ఇంటింటికి ప్రచారంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, షేక్ జానీ, కొమెర అనంత రాములు, కజ్జం సైదయ్య, యలమంద, షేక్ మైనా, అన్వర్ బాషా, మస్తాన్ వలి, నాగూరు, సయ్యద్ మత్తు చంటి, గణేష్, కండె పార్వతి, శాంతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

9న జరిగే మాదిగ ఉద్యోగుల సమాఖ్య సదస్సుకు సమాయత్తం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 4) పొదిలి ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ వారి ఆధ్వర్యంలో ఆగస్టు 9న ఒంగోలులో జరగబోయే మాదిగ ఉద్యోగుల సమాఖ్య సదస్సు సమాయత్త సమావేశం పొదిలి ఎంప్లాయిస్ నగర్‌లో మంగళవారం జరిగింది. సమావేశానికి ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బొంత ఏసుదాస్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శేషయ్యలు హాజరయి ఒంగోలులో 9వ తేదీన జరిగే జాతీయ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

ఐసిడిఎస్ ప్రాజెక్టులలో పెండింగ్ విషయాల పై సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

ఈ నెల 4న మహిళా శిశుసంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి ప్రకాశం జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులలో పెండింగ్ విషయాలు గురించి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్‌వాడి భవనాలు, టాయిలెట్స్, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకొని పంచాయితి నిధులతో పూర్తి చేయాలనీ తెలిపారు. అందులో భాగంగా ఉలవపాడు, దర్శి, మద్దిపాడు ప్రాజెక్టులలో టీనేజీ ప్రెగ్నెన్సీ మరియు స్కూల్ డ్రాప్ అవుట్ ఎక్కువగా ఉన్నట్టు అక్కడ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయము చేసుకుని అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ టీనేజీ ప్రెగ్నెన్సీలలో తగ్గుదల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ పిల్లలు లేకుండా చూడాలని వారిని స్కూల్లో చేర్పించాలని, అలాగే పోక్సో పిల్లలకు త్వరగా న్యాయం జరిగేలాగా చూడాలని, మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా భాదిత పిల్లలకు త్వరగగతిన న్యాయం చేయాలని సూచించారు. ప్రకాశం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికార యంత్రాంగం పలు చర్యలు చేపట్టింది. పిల్లలకు కనీస వయసు రాకుండా వివాహం చేస్తే కఠిన చర్యలు తప్ప వని అటు పోలీసు యంత్రాంగం నుండి ఇటు మహిళా శిశు సంక్షేమ శాఖ తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్నారు. ఆడపిల్లలు భారం కాదు కుటుంబ బాధ్యతలో ముఖ్యపాత్ర వహించే వ్యక్తిగా ఆడపిల్లని ఎదగనిద్దాం ఆడపిల్లను చదవనిద్దాం, ఆడపిల్లకు బాల్య వివాహాల నుంచి నుంచి విముక్తిరాలిని చేయడానితో పాటు సమాజ అభివృద్ధికి స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమైనదిగా తెలియజేస్తున్నారు. ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహం జరగడం వల్ల కలిగే నష్టాలను అవగాహన కల్పించడం ఎంతో అవసరం. ఆధునిక రంగంలో ఆడపిల్లలను చేయూతనిద్దాం, అభివృద్ధిని ప్రోత్సహించే విధంగా అడుగులు వేస్తున్న తరుణంలో వివాహం పేరుతో నిండు నూరేళ్ల జీవితాన్ని బాల్యంలో తుంచి వేస్తున్నారు. కాలం మారుతున్న ఆలోచనలో ఎటువంటి మార్పు రావట్లేదు. ఎక్కడో ఒక చోట నీ మీద బాల్య వివాహం పేరు తో వారి బ్రతుకు నాశనం చేస్తూనే ఉన్నారు. బాల్య వివాహాలు నేరం, వివాహం చేసిన తల్లిదండ్రులు మరియు పెళ్లి జరిపిన పెద్దలు, పురోహితులు దీనికి సహకరించిన బ్యాండ్, టెంట్ హౌస్ వారు కూడా శిక్షార్హులే అని తెలియజేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగిన సందర్భంలో 1098 ద్వారా 18 సంవత్సరాల లోపు వారు పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి , పద్మ సునంద, సిబ్బంది దినేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.







జాఫర్ హుస్సేన్‌కు ఘనంగా పదవి విరమణ సత్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 4) మండలం చినారికట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయినిగా పనిచేస్తూ గత జూలై 31వ తేదీన పదవీ విరమణ చేసిన సందర్భంగా మంగళవారం పొదిలి పట్టణంలోని వారి గృహం నందు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక సహాధ్యక్షులు దాసరి గురుస్వామి, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ మూసాజానీ, వారి కుటుంబ సభ్యులు జహీన్, గులాం రసూల్, బషీర్, జావీద్, నీహా, జాస్మిన్, ఫిర్దోజ్, సయ్యద్ జావిద్, బంధుమిత్రులు సయ్యద్ జాఫర్ హుస్సేన్, రహేనా దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దాసరి గురుస్వామి మాట్లాడుతూ సయ్యద్ జాఫర్ హుస్సేన్ నిగర్వి, వివాద రహితుడు, అందరివాడని, గత 35 సంవత్సరాలుగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించారని,పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత సయ్యద్ జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ తన ఉద్యోగ నిర్వహణలో ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తయారు చేసినందుకు, తన పదవి విరమణ సందర్భంగా తన పై ప్రేమాభిమానాలతో తనను ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయ మిత్రులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు, బంధు మిత్రులందరికీ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధితో పాటు ఆరోగ్య సంక్షేమం కూడా ముఖ్యమే వైద్యసహాయాలు అందించడంలో ముందున్నాం

ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడి

42వ సారి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

57 మందికి రూ.34,79,775ల వైద్యసహాయం





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 4) ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు వైద్య సహాయాలు అందించడంలో రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో ఉన్నామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో 42 విడతగా 57 మంది లబ్ధిదారులకు రూ.34,79,775ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కందుకూరు అర్బన్ పరిధిలో తొమ్మిది మందికి రూ.3,39,780లు, కందుకూరు రూరల్ పరిధిలో 7 మందికి రూ.4,09,652లు, గుడ్లూరు మండలంలో 5 మంది రూ.2,42,250లు, లింగసముద్రం మండలంలో 9 మందికి రూ.5,90,251లు, ఉలవపాడు మండలంలో 10 మందికి రూ.3,78,250లు, వలేటివారిపాలెం మండలంలో 11 మందికి రూ.4,66,022ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ఆరుగురికి తక్షణ వైద్యం కోసం రూ.10,53,580ల విలువైన చెక్కులను చేతికి అందించారు. కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,677 మందికి రూ.12.87 కోట్లు మంజూరు చేయించామని నాగేశ్వరరావు తెలిపారు. అడిగిందే తడువుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సహాయాలు చేస్తున్నారని, లబ్ధిదారులు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని గ్రహించి, అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, షేక్ సలాం, చదలవాడ కొండయ్య, వడ్డేళ్ళ రవిచంద్ర, పొడపాటి మహేష్, రాయపాటి శ్రీను, చుండూరి శ్రీను, ముప్పవరపు వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 4) తల్లిపాల వారోత్సవాల సందర్భంలో భాగంగా ఉలవపాడు వన్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా సిడిపిఓ ఆదేశాల మేరకు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత తల్లిపాలలో ఉండే ఔషధ గుణాలు గురించి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలి అట్లానే వాళ్ళు ఎటువంటి పరిస్థితుల్లో అయినా సరే ఉద్యోగానికి వెళ్లే వాళ్ళైనా సరే బిడ్డలకి తల్లిపాలు తల్లిపాలు తాపించవచ్చు. సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంతృప్తిని ప్రోత్సహిద్దాం. అదే దిశగా ఫలితాలు ఇచ్చుచున్న కార్యక్రమాల్ని మరింత బరోపేతం చేయడంలో భాగంగా ఈ వారోత్సవాన్ని జరపటమైనది ఈ తల్లిపాల వల్ల ప్రయోజనాలలో ముఖ్యంగా శిశువుకి రోగనిరోధక శక్తి పెంపుగా ఉంటది మెదడు ఎదుగుదల మరియు జీర్ణక్రియ మెరుగుగా ఉంటుంది తల్లికి ప్రయోజనాలు గర్భాశయ సంకోచ మెరుగుదల తల్లి ఆరోగ్యం సక్రమంగా ఉంటది గర్భసంచి గర్భ కోసం క్యాన్సర్లు కూడా రాకుండా చేస్తుంది. కుటుంబానికి ఆరోగ్యవంతమైన శిశువు తర్వాత సమయము ఆదా కూడా చేయవచ్చు సంతోషకరమైన కుటుంబాన్ని మనం అలవర్చుకోవచ్చు సమాజానికి ప్రయోజనాలకు వచ్చేసరికి ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది జాతీయ అభివృద్ధి దోహదం సుస్థిర భవిష్యత్తుని మనము ఈ తల్లిపాల ద్వారా సాధించుకోవచ్చని తల్లులకి తెలియజేయడమైనది ఈ ముఖ్యమైన అంశాలు మొత్తం సిడిపిఓ ఆదేశాల మేరకు ఉలవపాడు సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అంతే కాకుండా గర్భవతులకు శ్రీమంతాలు కూడా చేయడం జరిగింది. తల్లిపాల ప్రాముఖ్యత ముందు గర్భవతి దగ్గర నుంచి ఆ తల్లికి తల్లిపాల గురించి వివరించి తల్లిపాల గురించి, వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి కూడా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లులు గర్భవతులు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలు, అందరూ పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

డీఎస్సీ అక్రమాల పై మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

వైఎస్సార్సీపీ పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
పొన్నలూరులో వైఎస్సార్సీపీ నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 4)

రాష్ట్రంలో చేపట్టిన డీఎస్సీ నియామకాల అక్రమాలపై సకలశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వైఎస్సార్సీపీ పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం ఆవరణంలో మంగళవారం పార్టీ ఆదేశాల మేరకు డీఎస్సీ 2025 స్కాంపై విచారణ, డీఎస్సీ లీకేజ్, ఆక్రమాలకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అమలు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పార్టీ నియోజకవర్గ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సురేష్ మాటాడుతూ.. డీఎస్సీ పరీక్షల నిర్వాహణను చంద్రబాబు ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించకుండా ప్రశ్నా పత్రం తయారీ, డిజటల్- నిర్వాహణ వంటి పనులను ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అప్పగించి పేపర్ లీకేజీకి పునాది వేశారన్నారు. జీవో నంబర్ 74 ప్రకారం కాకుండా కొత్త జీవోలు సృష్టించి స్పోర్ట్స్ కోటా పేరుతో దారుణమైన అక్రమాలకు పాల్పడి అర్హులకు మొండి చెయ్యి చూపించారన్నారు. సకలశాఖ మంత్రి లోకేష్ ఇష్టానుసారంగా వ్యవహరించడం వలన ఏళ్ల తరబడి చదివిన డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థుల చదువును ప్రశ్నార్థకం చేశారన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకంతో ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చితే.. నేడు చంద్రబాబు ప్రభుత్వం విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించి పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఎత్తివేసి "పేద విద్యార్థులకు ఆంగ్ల విద్య లేకుండా చేశారన్నారు. విద్యా రంగంలో గత ప్రభుత్వం చేపటిన సంస్కరణలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నిరుద్యోగ భృతి హామీని అమలు చేయకపోవడం వలన ప్రతి అర్హత కలిగిని నిరుద్యోగికి చంద్రబాబు ప్రభుత్వం లక్ష రూపాయలు బాకీ ఉందన్నారు. అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు సుమారుగా రూ.9 వేల కోట్ల బకాయిలను చెల్లించాలన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలతో పాటు లెక్కలేనన్ని అబద్ధపు వాగ్దానాలు చేసిన చంద్రబాబు గెలిచిన తరువాత వాటిని అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశాడన్నారు. రెండేళ్లకు పైగా అవుతున్నా కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల మంది అర్హులు ఎదురు చూస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకా అప్పులతో ఆత్మహత్యలకు పాల్పడే స్థితికి వచ్చారన్నారు. పొగాకు రైతులు రెండు నెలలుగా మద్దతు ధర కోసం పోరాటం, ఉద్యమాలు చేస్తుంటే సీఎం చంద్రబాబుకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకొకుండా సమావేశాలతో కాలయాపన చేస్తూ పొగాకు రైతులను నిలువునా ముంచారన్నారు. పొగాకు వేలం సమయంలో బయ్యర్లు సైతం రైతులను తిడుతూ హేళనగా మాట్లాడటం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, బచ్చల కోటేశ్వరరావు, చింతపల్లి హరిబాబు, పిన్నిక శ్రీనివాసులు, ఇంకొల్లు సుబ్బారెడ్డి, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మారంరెడ్డి గంగాధర్, పరిటాల సునీల్కుమార్, సిరిగిరి గోపాల్రెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, బద్దెల మోహన్, కొల్లిపూడి గురుబ్రహ్మ, దేవరపల్లి యశ్వంత్రెడ్డి, కాటా మాధవరావు, మన్నెం చినవెంకటేశ్వర్లు, యర్రా రామకృష్ణ, కనపత్తి గోవిందమ్మ, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జ్యేష్ట వేణు, వంశీకృష్ణ, గొల్లపూడి రవణయ్య తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం
నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఘనంగా ఆహ్వానం

రాష్ట్ర మంత్రి టీజీ భరత్, టీజీ వెంకటేష్, ఎస్పీ శ్రీనివాస్ గుప్తాలకు
ఆహ్వాన పత్రిక అందజేసిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 4)

ఈ నెల 9వ తేదీన ఎంతో వైభవంగా జరగనున్న కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన ప్రక్రియ మంగళవారం ఉదయం కర్నూలు నగరంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకుల బృందం కర్నూలులో పలువురు రాష్ట్రస్థాయి ప్రముఖులను, ప్రజాప్రతినిధులను నేరుగా కలసి ఆహ్వాన పత్రికలను అందజేసి, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాల్సిందిగా ఆత్మీయంగా కోరింది.



















ప్రముఖులకు ఆహ్వానం :


రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్, రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, తెలంగాణ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దన్నవరపు శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య, రాష్ట్ర వాసవి సత్ర సముదాయాల కమిటీ చైర్మన్ దేవికి వెంకటేశ్వర్లు, మరియు కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గార్లను కడప జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించిన వివరాలను వారికి వివరించి, కార్యక్రమానికి తప్పక విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ప్రముఖులు, ఆహ్వానాన్ని ఆనందంగా స్వీకరిస్తూ కార్యక్రమానికి తమ మద్దతును తెలియజేశారు.

భారీగా పాల్గొన్న ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు :

ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్. ప్రసాద్, కేవ్ సుబ్బారావు, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్లు గురు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సివి నాగేశ్వరరావు, ప్రచార కమిటీ చైర్మన్ భవనాసి జయ సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు రాజా వెంకట వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కుందేటి అరుణ, ప్రముఖ న్యాయవాది పద్మజలతో పాటు పలువురు కమిటీ సభ్యులు, కడప జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 9న జరగబోయే ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేసేందుకు సమాజ బాంధవులందరూ తరలిరావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పని చేయాలి
జిల్లా కలెక్టర్ పి రాజాబాబు






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 4)

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. ఈ దిశగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తుండడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఎస్పీ వి హర్ష వర్ధన్ రాజుతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై ఆయన సమీక్షించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటిపై తీసుకున్న చర్యల నివేదికను డిటిసి శ్రీమతి ఆర్.సుశీల ఈ సందర్భంగా వివరించారు. దీని పై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా యంత్రాంగం దృష్టి సారించింది అన్నారు. తాను, ఎస్పీ కలిసి ఒంగోలు నగరంతో పాటు అద్దంకి, సంతమాగులూరు ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఇటీవల సందర్శించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. క్షేత్రస్థాయి అధికారులు కూడా తమ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ కు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనదారులకు కూడా రోడ్డు భద్రత నియమాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసులు, వైద్యులు, ఇతర అధికారులు స్పందిస్తున్న తీరును ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ గత ఏడాది మొదటి ఏడు నెలల కాలంతో పోల్చితే ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు రోడ్డు ప్రమాద మరణాలు 18.5 శాతం తగ్గాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు స్పందించే సమయం కూడా తగ్గిందని, సగటున ఎనిమిది నిమిషాలలోనే స్పందిస్తున్నారని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు కూడా 3.5 శాతం తగ్గినట్లు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న 39,182 మందికి ఈ ఏడు నెలల కాలంలో రూ.2.38 కోట్ల జరిమానా విధించామన్నారు. ఇందులో రూ.1.34 కోట్ల వరకు వసూలు అయ్యాయి అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 1869 మందికి ఒక కోటి రూపాయలకు పైగా జరిమానా విధించామని, 67 మందికి జైలు శిక్ష పడిందని చెప్పారు. జిల్లాలో వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన 9 వేలకు పైగా ఎల్ఈడీ లైట్లను పోలీసు, రవాణా సిబ్బంది తొలగించినట్లు ఆయన వివరించారు. విద్యా సంస్థల బస్సుల ఫిట్నెస్ పైనా నిరంతరం దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వీటిని పరీక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ రవి నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పొన్నలూరులో ఇంటింటికి టిడిపి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 4)

మండల కేంద్రమైన పొన్నలూరులో మంగళవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదే సమయంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని వారు తెలిపారు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసం పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, నల్లపనేని రాము, చెన్నాయి పాలెం యానాది, లింగం గుంట బ్రహ్మ పేరయ్య, చుండి రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

సూట్‌కేసు కొట్టు... ఉద్యోగం పట్టు...

మెగా డీయస్సీ పేరుతో ప్రభుత్వం దగా

లోకేష్ రాజీనామా చేయాలి... సీబిఐ దర్యాప్తు జరిపించాలి

రేపటి నుంచి నియోజకవర్గంలో వైసీపీ రిలే నిరహార దీక్షలు

రౌండ్ టేబుల్ సమావేశంలో

యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 4)

మెగా డీయస్సీ పేరుతో నిరుద్యోగులను ప్రభుత్వం దగా చేసిందని యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైయస్సార్‌సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం డీయస్సీలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ యర్రగొండపాలెం పట్టణం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలసి విలేకర్ల సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడారు. విద్యాశాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పేపరు లీక్‌చేసి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన వ్యక్తియొక్క వ్యవహారమే ఇందుకు ప్రత్యేక ఉదాహరణ అన్నారు. డీయస్సీ పేరుతో టీడిపి నాయకులు చేసిన ధనార్జన సూట్‌కేస్ కొట్టు... ఉద్యోగం పట్టు... అనే విధంగా లోకేష్‌టీమ్ నిర్వహించిన దగా డీయస్సీపై కలెక్టరు, జాయింట్ కలెక్టరుకు వివరించడం జరిగిందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి చేతులో ఒక వ్యవస్థను పెట్టి 15 లక్షలకు ఉద్యోగాన్ని నిర్మోహమాటంగా... నిస్సిగ్గుగా... అమ్మేసుకున్నాడని ఆరోపించారు. క్రీడా సంఘాలను టీడిపి నేతల చేతుల్లో పెట్టి సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షులుగా ఆముదాల వలస టీడిపి ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను పెట్టి 39 ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. గతంలో ఉన్న జీవోలను కొట్టేసేసి క్రీడలకు సంబంధించిన అర్హతను 3 శాతానికి పెంచి కొత్తగా జీఓలను తెచ్చి వాటిద్వారా కోటా పెంచి 39 ఉద్యోగాలను కూన రవికుమార్ ద్వారా అమ్మేసుకున్నారని అన్నారు. మరో 38 ఉద్యోగాలను లోకేష్ తోడల్లుడు విశాఖ ఎంపీ భరత్ జూడో అసోషియేషన్ గౌరవ అధ్యక్షులుగా నియమించి ఆ ఉద్యోగాలను అమ్మేసుకున్నారని ఆరోపించారు. ఇద్దరిపేరుమీద దాదాపు 70 ఉద్యోగాలను ధారాదత్తం చేశారన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఆర్చరీలో జాతీయ స్థాయిలో గోల్డుమెడల్ సాధించిన వ్యక్తికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగంరాలేదన్నారు. పేకాట, క్లబ్బులు నడిపేవారికి, ప్లాస్టిక్ బాల్‌తో క్రికెట్ ఆడేవారికి అర్హత కల్పించి ఉద్యోగాలు కట్టబెట్టారనేది చాలా స్పష్టంగా ఆధారాలతో కనపడుతోందని అన్నారు.:1 ఉద్యోగానికి పిలిచి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన వారికి ఉద్యోగాలు రావాలికదా అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగి 15 లక్షలకు ఉద్యోగం ఇప్పిస్తాననే ఆడియో బయటకు వచ్చిందన్నారు. అతనిపై ఏం చర్య తీసుకున్నారో చెప్పాలన్నారు. దేశంలో జెన్‌జి ఉద్యమం ఉధృతంగా సాగుతుందని, కేంద్రమంత్రి కూడా రాజీనామా చేశారని అన్నారు. డీయస్సీ పేపరు లీకైందని చెప్పిన నవీన్ అనే నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. స్టేట్ మొదటి ర్యాంకు వచ్చిన నవీన్‌కు ఉద్యోగం రాకపోవడంతో కోర్టుకు వెళ్లాడని, ఆయన క్రిష్ణాజిల్లా టాపర్‌గా నిలిచారన్నారు. పేపర్ లీక్ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలని, సిబిఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న దోపిడిపై చర్యలు తీసుకోవాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నిరుద్యోగులకు అండగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి రాజీనామా చేసినట్టుగానే లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గంలో ఐదు మండలలో నేటి నుంచి రిలే నిరహార దీక్షలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీ, సర్పంచులు, విద్యార్థి సంఘాలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సిసిఎల్‌ఏ జయలక్ష్మి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 4)

గ్రీవెన్స్ పై ప్రత్యేక శ్రద్ధచూపాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి



ప్రసాద్, సీసీఎల్‌ఏ జయలక్ష్మిలు అన్నారు. మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్ఓఆర్, అసైన్మెంట్స్, రీ సర్వే, పట్టాదారు పాస్ పుసకాల పంపిణీ, ఎల్పినో ప్రభావం పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. గ్రీవెన్స్ అర్జీల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కలెక్టరేట్ నుంచి సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ కార్యాలయానికి అర్జీలను పంపించాలని ఆదేశించారు. భూములు రీ సర్వే ప్రక్రియను ఎన్ని మండలాలు పూర్తి చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన మండలాల్లో రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఆర్ఓఆర్ సమస్యల పైన దృష్టి సారించి పరిష్కరించాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పురోగతి పెరిగేలా చర్యలు తీసుకోవాలనీ ఆయన స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన ఆర్జీలను పరిశీలించి రెవిన్యూ, భూ సమస్యలు, ఫ్యామిలీ సంబంధిత సమస్యలు లాంటివి విడివిడిగా చేసి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా రోజుకు రెండు విషయాల మీద దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో సమావేశంలో భూ విభాగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి సేవలు ఎనలేనివి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 4)

రోటరీ జిల్లా 3150 గవర్నర్ ఉదయ పిలానీ పిలుపుమేరకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఈరోజు మాతృత్వం మాత శిశు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని కార్యదర్శి డాక్టర్ మూడవత్ దశరథ్ చౌహన్, స్థానిక ఆదిత్య ఒకేషనల్ జూనియర్ కాలేజ్ యాజమాన్య సహకారంతో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు పఠాన్ నాగూర్ వలి మాట్లాడుతూ మాత శిశు సంరక్షణతో ఆనందకరమైన సమాజాన్ని, మంచి కుటుంబం బాంధవ్యాలను పెంచవచ్చునని తెలిపారు. కొత్త చిన్నారులతో మంచి అనుబంధం ఏర్పడుతుందని చెప్పారు. ఈ అంశంపై ప్రజలందరికీ మంచి అవగాహన పెంచేందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ మేరీజ్యోతి, ఈఎన్టి నిపుణురాలు, ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ రేవతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండవీటి రామకోటయ్య గార్లచే అవగాహన మరియు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. తల్లిపాలు ఇవ్వడం ద్వారా వీలైనంత ఎక్కువ కాలం మధ్య చెవి, గొంతు మరియు సైనస్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పించవచ్చని డాక్టర్ రేవతి తెలిపారు. తల్లిపాలు ఇవ్వటం ద్వారా పిల్లలకే కాక తల్లులకు కూడా మంచి ఆరోగ్య సంరక్షణ జరుగుతుందని, డిప్రెషన్ కు లోన్ అయ్యే అవకాశాలు తగ్గుతాయని, రొమ్ము,అండాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చునని తెలిపారు. డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం ద్వారా సమయాన్ని మరియు డబ్బును కూడా ఆదా చేసుకోవచ్చు అని, పిల్లల ఆరోగ్యకరమైన బరువు పెరుగుదలను ప్రోత్సహించి ఊబకాయ బారిన పడే అవకాశాలు తగ్గించవచ్చు అని తెలిపారు. తల్లిపాలు తాగే పిల్లలకు, డబ్బా పాలు తాగే పిల్లలకు మధ్య మెదడు అభివృద్ధి తేడా ఉంటుందని తెలియజేశారు. పిల్లల వైద్యులు డాక్టర్ దశరథ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన శ్వాసకోస, జీర్ణకోశ, పేగు ఇన్ఫెక్షన్లు తగ్గుతాయని చెప్పారు. ఆసుపత్రి నందు కలిగిన బాలింతలందరికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య ఒకేషనల్ కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ కె.అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రెజరర్ వీరాంజనేయులు, మాజీ అధ్యక్షులు తుమ్మల సత్య ప్రసాద్, సీనియర్ రోటరీ సభ్యులు చెరుకూరి నరసింహారావు,గోనుగుంట్ల రామ్మూర్తి, కర్నాటి వాసు, సూర్యదేవర నరసింహారావు, ఆసుపత్రి మెటర్నిటీ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకంబరీ దేవి అలంకారం ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 4)


స్థానిక బ్రహ్మంగారి మఠంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకంబరీ దేవిలి అలంకారాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారులి బ్రహ్మంగారిమఠం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. ఈ సందర్భంగా రకరకాల కూరగాయలు, నవధాన్యాలు, ఫలాలు, ఆకుకూరలతో అమ్మవారిని దివ్యంగా అలంకరించారు. ప్రకృతి స్వరూపిణిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి విశేష రూపాన్ని తిలకించి భక్తులు మైమరిచిపోయారు. లోకకళ్యాణం కోసం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సకల జనులకు ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ, "అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, బ్రహ్మంగారిమఠం పరిసర ప్రాంతాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఈ శాకంబరీ దేవి అలంకారాన్ని పూజించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్య దర్శనాన్ని లబ్ధిపొంది, తీర్థప్రసాదాలు స్వీకరించారు.





వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు నిర్వాసితుల వినతిపత్రం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 4)

శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. తరతరాలుగా నివాసముంటున్న సొంత గ్రామాలను, భూములను, నివాస గృహాలను ప్రాజెక్టు కోసం ఖాళీ చేసి తీవ్రమైన ఆందోళనలో ఉన్నామని, ప్రభుత్వం ఉదారంగా స్పందించి తమను అన్ని విధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా నిర్వాసితులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు కోసం తమ భూములు, ఇళ్లను త్యాగం చేసిన నిర్వాసితుల త్యాగం అమూల్యమైనది. నిర్వాసిత కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వినతిపత్రంలో పేర్కొన్న ప్రతి సమస్యను, ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయడం, కటాఫ్ తేదీ మినహాయింపు, గజెట్‌లో మిస్సయిన కుటుంబాల నమోదు తదితర అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి అలాగే సంబంధిత ప్రాజెక్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయమైన నష్టపరిహారం, పరిహార ప్యాకేజీలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, నిర్వాసితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంతక ముందు కూడా అనేక వేదికలలో, జిల్లా ఉన్నత అధికారాలకు , రాష్ట్ర ఉన్నతాధికారాలకు నిర్వాసితుల సమస్యలపై పలుమార్లు వారి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరల నియంత్రణకు ముందస్తు చర్యలు

జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 4)

రాష్ట్రంలో ఎల్‌నినో వాతావరణ మార్పుల వల్ల సాధారణంగా ఏర్పడే మార్కెట్ హెచ్చుతగ్గులు మరియు ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంతరం సంక్షేమ చర్యలు చేపడుతోందని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత తెలిపారు. మార్కాపురం జిల్లాలో పౌరసరఫరాల శాఖ, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి సబ్సిడీ బియ్యం విక్రయ కేంద్రాన్ని (స్పెషల్ రైస్ సేల్స్ కౌంటర్) బేస్తవారిపేటలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం మార్కెట్ జోక్యం చేసుకుని తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ కేంద్రాల ద్వారా బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.58లు ఉన్న బిపిటి రా బియ్యాన్ని కేవలం రూ.50లకే (కిలో పై రూ. 8 సబ్సిడీ తగ్గింపుతో), అలాగే రూ.62లు ఉన్న బిపిటి స్టీమ్ బియ్యాన్ని రూ.52 (కిలో పై రూ. 10 సబ్సిడీ తగ్గింపుతో) నాణ్యమైన క్వాలిటీ బియ్యాన్ని ప్రజలకు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబ అవసరాల నిమిత్తం 10 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేస్తున్నామని, సామాన్య ప్రజలందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సంక్షేమ అవకాశాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సామాన్యులకు ఊరట కలిగించేలా వినూత్నంగా ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన శాసనసభ్యులకు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు, సివిల్ సప్లైస్ అధికారులకు, సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైస్ మిల్లర్ల సంఘం నాయకులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.